
మహిళలు అన్యాయాలను ఎదిరించాలి : డాక్టర్ వాణిశ్రీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలపై సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలను ఎదిరించి పోరాడాల్సిన అవసరం ఉందని హసన్‌పర్తి యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని యూపీహెచ్‌సీ సమావేశ మందిరంలో డాక్టర్ శిరిష ఆధ్వర్యంలో మహిళపై జరుగుతున్న అన్యాయాలపై అవగాహన సదస్సుజరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మార్పులకనుగుణంగా మహిళలు మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, హింసలు, హత్యలను మహిళా సమాజం ఐక్యంగా ఎదిరించి దోషులకు శిక్ష పడేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోపీహెచ్ఎన్ స్వర్ణలత,ఫార్మసిస్టుఅజిత, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

ఆదివారం 05 మార్చి 2023

100 శాతం పన్నుల వసూలే లక్ష్యంగా కృషి చేయాలి : మేయర్

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్‌లో 100శాతం పన్నులు వసూలు చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం కాజీపేట సర్కిల్ పరిధిలోని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో పన్నుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 60శాతం పన్నుల వసూలు మాత్రమే జరిగిందని ఇందు కోసం సిబ్బంది అంకితభావంతో పనిచేసి 100 శాతం సాధించాలని ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలిఉందన్నారు. ప్రణాళికాబద్ధంగా ముందుసాగి లక్ష్యాన్ని సాధించాలని ఇందుకు నగర ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ మేనేజర్ రమేష్, ఆర్ఐలు పాల్గొన్నారు.

సంపద పెంచండి.. ఇతరులకు పంచండి

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలి
ప్రకృతిని ప్రేమించండి అది మిమ్మల్ని ప్రేమిస్తుంది
భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టెక్నాలజీలో భారత్ ముందుకు వెళుతుంది ఆ దిశగా యువత నూతన జాతీయ విద్యా విధానంపై దష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. హనుమకొండ జిల్లాలోని నయీమ్ నగర్ లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం 11వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టమైన పనిలో కష్టపడితే నష్టం లేదని ఇష్టం లేని పనిలో సమయాన్ని వధా చేసుకుంటే జీవితంలో ఎంతో కోల్పోతామని అన్నారు. చదువుతున్న దేశాలతో పోలిస్తే భారత్ ఎంతో ముందంజలో ఉందని, దానికి అనుగుణంగానే మనం మేధస్సుకు పదును పెట్టి ఊటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మరింత వద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు. దీనిలో భాగంగానే భారత్ ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నాలుగో అభివద్ధి చెందిన దేశంగా మారబోతుందని తెలిపారు. విద్యాలయాల్లో తరగతి గది వరకే విద్య పరిమితి కాకుండా విద్య పరిణతి చెందాలని ఆయన సూచించారు.ఇంగ్లీష్ భాష నేర్చుకోండిమమ్మీ డాడీ సంస్కతి మనకు అవసరమా.

మాతభాష కళ్ళలాంటిదని ఇంగ్లీష్ భాష కళ్లద్దాల లాంటిదని ఇంగ్లీష్ ఒక భాష మాత్రమే... కానీ సంస్కతి కాదు అని ఆయన ఉచ్చరించారు. దేశంలో ఎన్ని కులాలు, మతాలు ఉన్న మనమంతా భారతీయులమే అన్న విషయాన్ని యువత మరిచిపోవద్దని ఆయన సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దష్ట్యా కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అవలంబించిందని పోటీ పరీక్షల్లో ఆయా రాష్ట్రాల మాత భాషలోనే పరీక్ష రాసి వెసులుబాటు కల్పించిందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగానే ప్రభుత్వ పాలన కొనసాగుతుందని తెలిపారు. యువత ప్రకతిని ప్రేమించడం నేర్చుకోవాలని అలాగే ప్రకతిని ఆస్వాదించి ఉత్తేజ కరమైన ఆలోచనలకు పురుడు పోయాలని



తెలిపారు. ప్రకతిని నిర్లక్ష్యం చేస్తున్నామని దానివల్ల ప్రకతి వైపరీత్యాలు ఏర్పాటు ఎన్నో వేలమంది చనిపోతున్నారని అన్నారు. దీనికి కారణం కేవలం మానవ తప్పిదాలు మాత్రమే అని ఉద్ఘాటించారు. ఓరుగల్లు కు ఓ చరిత్ర ఉంది... పోరాట పటిమ ఉంది. కవులు కలలకు విజ్ఞానకనిగా ఓరుగల్లుకి పేరు ఉందని ఆ పేరును యువత ఆదర్శంగా తీసుకొని నిలబెట్టాలని ఈ సందర్భంగా ఆయన ఉపన్యసించారు. చివరిగా యువతకు స్ఫూర్తినిచ్చే మంచి విషయాలను చెబుతూ సంపద పెంచండి ఇతరులకు పంచండి అనే నినాదంతో తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్వి రమణ రావు, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కళాశాల చైర్మన్ పురుషోత్తం రెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ టికెట్‌ల కోసం కాంగి'రేసు'



ఎవరికి వారే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌ల రేసులో నేతలు ఎవరికి వారే ఎత్తులు పైఎత్తులతో ముందుకు సాగుతున్నారు. జనగామ నియోజకవర్గంలో మాజీ మంత్రి, పిసిసి మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో పిసిసి సభ్యులు సింగాపురం ఇందిరా, దొమ్మాటి సాంబయ్యల మధ్య పోటీ తీవ్రంగా వుంది. ఈ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాల్లో పార్టీ టికెట్ కోసం తీవ్ర పోటీ వుండగా, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో గందరగోళం నెలకొంది. ఇక్కడ స్థానికంగా అభ్యర్థి లేకపోవడం గమనార్హం. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థి లేరు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పేరు వినిపిస్తున్నా, పార్టీ నేతలు ఎవరూ ధృవీకరించడం లేదు.

ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీలో గందరగోళం నెలకొంది. జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ టికెట్‌లపై తీవ్ర పోటీ నెలకొనగా, పాలకుర్తి నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. జనగామ డిసిసి అధ్యక్షుడిని నేటికీ నియమించకోవడంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గందరగోళంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలకు డిసిసి అధ్యక్షులను నియమించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, జనగామ, భూపాలపల్లిల డిసిసి అధ్యక్షులను నియమించలేదు. నెలలు గడుస్తున్నా డిసిసి అధ్యక్షులను నియమించకపోవడంతో ఈ మూడు జిల్లాల్లో అయోమయం నెలకొంది.

జనగామలో పోటాపోటీ

జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రధానంగా పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తీవ్రంగా పోటీ పడుతున్నారు. జనగామ డిసిసి అధ్యక్ష పదవిని ఆశించిన 'కొమ్మూరి'ని 'పొన్నాల' నిలువరించినట్లు ప్రచారం జరుగుతుంది. గత శాసనసభ ఎన్నికల్లో 'పొన్నాల'కు చివరి నిమిషంలో పార్టీ టికెట్‌నిచ్చారు. ఒకానొక దశలో వయస్సురీత్యా 'పొన్నాల'కు టికెట్‌ను నిరాకరించినట్లు ప్రచారం జరిగింది. చివరకు 'పొన్నాల', 'కొమ్మూరి' మధ్య జరిగిన చర్చల్లో భాగంగానే 'పొన్నాల'కు బి ఫారమ్ ఇచ్చారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో జరిగిన విషయం విదితమే. వచ్చే ఎన్నికలకు ముందే డిసిసి అధ్యక్ష పదవి 'కొమ్మూరి'కేనని, అధికారిక ప్రకటనే తరువాయి అనుకున్న దశలో 'పొన్నాల' మోకాలడ్డు పెట్టినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే 'కొమ్మూరి' ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సన్నిహితుడు కావడం వల్లే ప్రకటన ఆగిందని తెలుస్తుంది. ఏదేమైనా జనగామ డిసిసి అధ్యక్ష పదవిని పెండింగ్‌లో పెట్టడంతో 'పొన్నాల', 'కొమ్మూరి' మధ్య పోటీ మరింత తీవ్రతరమైంది.

'స్టేషన్'లోనూ..

స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్‌తో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సింగాపురం ఇందిరా మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగాలని ఉవ్విళ్లూరుతుంది. ఇదిలావుంటే ఈసారి పార్టీ టికెట్ తనకేనంటూ పిసిసి సభ్యులు దొమ్మాటి సాంబయ్య ప్రచారం చేసుకుంటున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి సింగాపురం ఇందిర గత ఎన్నికల్లో ఓటమి అనంతరం నియోజకవర్గానికి దూరమైందన్న ప్రచారం జరిగింది. చాలా నెలలపాటు 'స్టేషన్'కు దూరమైంది. దీంతో ఈ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశిస్తున్న దొమ్మాటి సాంబయ్య చాప కింద నీరులా నియోజకవర్గంలో తనకంటూ అనుచరగణాన్ని పెంచుకుంటూ వచ్చారు. గతంలో ఈ నియోజకవర్గంలో 'దొమ్మాటి' టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అంతేకాకుండా హన్మకొండ ఎంపిగా టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో 'దొమ్మాటి'కి ప్రజలతో సంబంధాలున్నాయి. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితోపాటు 'దొమ్మాటి' ఒకేసారి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఈసారి స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ టికెట్ 'దొమ్మాటి'కేనని ప్రచారం జరుగుతుంది.

పాలకుర్తిలో కరువు..

పాలకుర్తి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ప్రకటించడంతో ఇక్కడ అభ్యర్థులే కరువయ్యారు. 'జంగా'పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయం సాధించిన విషయం విదితమే. గత ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు పాలకుర్తి నుండి పోటీ చేశానని, వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నుండే పోటీ చేస్తానని 'జంగా' ప్రకటించడమే కాకుండా పలు కార్యక్రమాలను 'పశ్చిమ'లో నిర్వహించారు. దీంతో హన్మకొండ డిసిసి అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి నాయిని రాజేందర్‌రెడ్డి అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీంతో 'జంగా' వేగానికి బ్రేకులు పడ్డాయి. దీంతో 'జంగా' అనుచరవర్గంలో గందరగోళం నెలకొంది. ఇదిలావుంటే అభ్యర్థులు కరువవడంతో తెరపైకి ఒక్కో సందర్భంలో ఒక్కో నేత పేరు ప్రచారంలోకి వస్తుంది. మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి మనువడు కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. ఇదిలావుంటే తాజాగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పేరు తెరపైకి వచ్చింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావుకు మధ్య రాజకీయ వైరం వున్న విషయం విదితమే. పార్టీ ఆదేశిస్తే పాలకుర్తి నుండి పోటీ చేస్తానని 'కొండా' ప్రకటించడం గమనార్హం. ఏదేమైనా జనగామ డిసిసి అధ్యక్ష పదవిని ప్రకటిస్తే ఈ అనిశ్చితికి కొంత మేరకు తెరపడే అవకాశముందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సీపీఆర్ చేయడంతో
గుండె పోటు వచ్చే వారిలో 50 శాతం ప్రాణాలు కాపాడవచ్చు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-సుబేదారి / వరంగల్

సిపిఆర్ చేయడంతో గుండె పోటు వచ్చే వారిలో 50 శాతం మంది ప్రాణాలు కాపాడవచ్చు అని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్ రావు అన్నారు. మార్చి 8 న ఆరోగ్య మహిళ కేంద్రాలు ప్రారంభం చేయాలని 8 ప్యాకేజీలలో 57 రకాల పరీక్షల నిర్వహణ ఉంటుందని,ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళలకు పరీక్షలు చేయాలని మంత్రి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరిష్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర సీఎస్ శాంతికుమారి లతో కలిసి ఆరోగ్య మహిళ, సిపిఆర్ శిక్షణ, కంటి వెలుగు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఆకస్మికంగా వచ్చే గుండెపోటు మరణాల నియంత్రణకు 2 లక్షల మందికి సిపిఆర్ శిక్షణ అందించాలని రూ.18 కోట్లతో రాష్ట్రంలోని 1200 ఆరోగ్య కేంద్రాలకు ఏఈడి యంత్రాలు అందజేత, కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీని ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. మహిళలు వ్యాధుల బారిన పడకుండా వారికి ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలనుప్రారంభిస్తుందని, ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు.ఇటీవల కాలంలో రాజేంద్రనగర్ లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం వల్ల రాజశేఖర్ అనే వ్యక్తి ప్రాణాలు కాపాడటం జరిగిందని, కరోనా తరువాత కారణాలు తెలియకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది ఆకస్మికంగా గుండె పోటు వచ్చి చనిపోతున్నారని, ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు పెళ్లి వేడుకలో మరణించారని, సిపిఆర్ చేయడం వల్ల ఆకస్మికంగా గుండె పోటు వచ్చే వారిలో 50 శాతం మంది ప్రాణాలు కాపాడవచ్చని మంత్రి తెలిపారు. వైద్య శాఖ అంచనా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 24 వేల మంది ఆకస్మిక గుండె పోటు తో చనిపోతున్నారని, వీరిలో సగం మందిని కాపాడే అవకాశం సిపిఆర్ ద్వారా లభిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి సిపిఆర్ శిక్షణ అందించాలని, హెల్త్ వర్కర్స్, స్వశక్తి మహిళా సంఘాలు, ఆర్టిసి సిబ్బంది, పోలిస్ సిబ్బంది, షాపింగ్ మాల్స్ , అపార్ట్మెంట్ నిర్వాహకులు, టీచర్స్ మొదలగు వివిధ వర్గాల ప్రజలకు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో మార్చి 13 నుంచి సిపిఆర్ శిక్షణ ప్రారంభించాలని స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేయాలని మంత్రి తెలిపారు. జిల్లాలో సిపిఆర్ శిక్షణ అందించేందుకు ప్రతి జిల్లాకు 5 నుంచి 7 మాస్టర్ ట్రైయినర్లను అందుబాటులో ఉంచి ప్రతి రోజూ కనీసం 300 మందికి శిక్షణ అందించేలా కలెక్టర్ లు పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో తెలంగాణ డయాగ్నొస్టిక్ అందుబాటులో ఉన్నాయని, ఏప్రిల్ చివరి నాటికి మరో 7 జిల్లాలో ఏర్పాటవుతాయని అప్పటి వరకు సమీప జిల్లాకు లింక్ చేశామని, శాంపిల్ ఇతర జిల్లా కేంద్రాలకు తరలించేందుకు అదనపు వాహనాలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. మహిళలలో ఉన్న పోషకాల లోపం నివారణ కోసం క్లినిక్ లో డీ3,



బీ12 తో పాటు ఇతర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన మందులు ఉచితంగా అందిస్తామని అన్నారు. బరువు సంబంధించిన అంశంలో న్యూట్రిషన్ సూచించి, అవసరమైన యోగా, వ్యాయమాలకు సంబంధించిన వీడియో అందజేస్తామని అన్నారు. మహిళా క్లినిక్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతుందని తెలిపారు. మహిళా దినోత్సవం నాడు 2 సంవత్సరాల పెండింగ్ వడ్డి లేని రుణం బకాయిలు 650 కోట్ల నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జిల్లా స్థాయి వేడుకలలో గ్రామీణ సంఘాలకు , మెప్మా సంఘాలకు చెక్ లు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్‌లు సిక్తా పట్నాయక్, డాక్టర్ బి.గోపి, అడిషనల్ కలెక్టర్‌లు సంధ్యారాణి, అశ్వినీ తానాజీవాకడే, శ్రీవాత్స, సీపీ ఏవి రంగనాథ్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ ప్రావీణ్య, డీఎంహెచ్ఓ సాంబశివరావు, డిఆర్ఓ వాసు చంద్ర, పరకాల ఆర్డిఓ రాములు, డిఅర్‌డిఏ పిడి ఆకవరం శ్రీనివాస్, ఎం.సంపత్‌రావు, డిపిఓ జగదీశ్వర్, డిఎఫ్ఓ వసంత, డి.టి.డబ్ల్యు.ఓ ప్రేమ కళా రెడ్డి, డి.డబ్ల్యు.ఓ సబిత, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఏడువేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యా విధానం
బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోంది
రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలో 7 వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను పునరుద్దరించి అభివృద్ధి చేస్తున్నామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వావిలాలలో ప్రాథమిక పాఠశాలను 25 లక్షల తొమ్మిది వేల నిధులను కేటాయించి అభివృద్ధి చేయడంతో ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ గంటా పద్మ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాఠశాలలో పలు మరమ్మతులు, విద్యుదీకరణ, మంచినీరు, ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు, వంట గది, పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు కోసం నిధులు కేటాయించామని తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 7 వేల కోట్లతో మూడు విడతలుగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి, అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం, నిత్యవసర ధరలను పెంచిందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రంలో మేలు చేస్తుంటే, బీజేపీ ప్రభుత్వం దేశాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు.రాష్ట్రంలో, దేశంలో ఏమి జరుగుతుందో ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కృషి చేస్తుంటే బీజేపీ, కాంగ్రెసోల్లకు మింగుడు పడటం లేదని ఆరోపించారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు దృష్టి పెట్టి సమయాన్ని కేటాయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మహాత్మ హెల్పింగ్ హాండ్స్



వ్యవస్థాపకులు గంట రవీందర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ప్రభుత్వ పాఠశాలల నోడల్ అధికారి ఎన్ యాకయ్య, పాలకుర్తి, తొర్రూరు సొసైటీల చైర్మన్లు అశోక రెడ్డి, గోనే మైసిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తండా మల్లయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సీ పీ ఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అన్నారు.సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీ వత్సవ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావు పేట మండలం లింగగిరి గ్రామంలో సర్వేనెంబర్ 289 భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని అన్నారు. సర్వే నెంబర్లు 289 సుమారు 70 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రభుత్వం కొంతమందికి అసైన్డ్ చేయగా మిగిలిన 13 ఎకరాల భూమి



వెలికి తీసి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు సమిండ్ల స్వామి, పార్టీ మండల కమిటీ సభ్యులు మోగులోజు శారద. వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు పసునూరి స్వామి పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుదాం

మహిళా స్ఫూర్తి నింపే వారికి అవార్డుల ప్రదానం
కాకతీయుల గడ్డపై రాణి రుద్రమలకు సన్మానం చేయడం సంతోషకరం
మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-సుబేదారి

మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుదాం అని గిరిజన, స్త్రీ, శిశు సంరక్షణ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలోని రాష్ట్ర కార్యాలయంలో కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆధ్వర్యంలో మహిళా అధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరిజన, స్త్రీ, శిశు సంరక్షణ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సంవత్సరం వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో గల ఆడిటోరియంలో జరుపుకోవడం సంతోషకరంగా ఉందని, అందరూ బాధ్యతగా, ప్రణాళిక ప్రకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత గల పట్టణంగా వరంగల్ కి పేరు ఉందని, కాకతీయుల గడ్డ కళాకారులకు నిలయం కాబట్టి రాణి రుద్రమలకు ఘనంగా సన్మానించాలని అన్నారు. అనేక రంగాలలో ప్రముఖులను గుర్తించేందుకు ఒక కమిటీని నియమించాలని, ప్రతిభగల వారిని గుర్తించి, వెలికి తీసి,మహిళల్లో స్ఫూర్తి నింపే వారిని ఎంపిక చేసి, అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఒక లక్ష రూపాయల పారితోషకం, సన్మాన పత్రం షీల్డ్ శాలువాతో సన్మానించడం జరుగుతుందన్నారు. జిల్లాకు సంబంధించిన ఉన్నతాధికారులు అవార్డు తీసుకొని ఉన్నారని, ఇప్పుడు కూడా జిల్లాకు సంబంధించిన ముఖ్యులను సన్మానించాల్సిన బాధ్యత మనకు ఉందన్నారు. ప్రోటోకాల్ పాటించాలని, ఎవరూ కూడా మిస్ కాకుండా సర్పంచి నుండి మొదలుకొని మంత్రి వరకు అందరిని సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషన్ మెంబర్లు ఎవరు కూడా



మిస్ కాకుండా చూసుకోవాలన్నారు. వీరితోపాటు మహిళా జర్నలిస్టులు ,డాక్టర్లు వివిధ శాఖల్లో పని చేసిన అధికారులకు గుర్తింపు ఇవ్వాలన్నారు. అతిథులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబిం మించే విధంగా కాకతీయ తోరణం గల షీల్డ్ లు ,పోచంపల్లి శాలువాలను వినియోగించాలని ఆమె అభిప్రాయపడ్డారు. బొకేస్ కాకుండా మొక్కలను ఇవ్వాలని అన్నారు. సమావేశంలో స్పెషల్ సెక్రటరీ భారతి హోలీ కేరి పాల్గొని డయాస్ అరేంజ్మెంట్స్, రూట్ మ్యాపులు, భారీ కేడ్స్ , సీటింగ్ అరేంజ్మెంట్, మొబిలైజేషన్, వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా విభిన్న శాఖలలో పనిచేసేటువంటి మహిళ ఉద్యోగులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మేయర్ గుండు సుధారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతి హోలీ కేరి, సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ దీపికా రెడ్డి, హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, వరంగల్ కలెక్టర్ గోపి, మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య జేడీ లక్ష్మీ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

ఏఐఏడబ్ల్యుయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్
ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ, ఈనెల 5 నుండి గ్రామ యాత్రలు


నవతెలంగాణ-హనుమకొండ

కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐడబ్ల్యుయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూల ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని కల్యాణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా సదస్సుకు సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య. సారంపల్లి వాసుదేవరెడ్డి, బండి పర్వతాలు అధ్యక్షత వహించగా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలు నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకం కు నిధులు కేటాయింపు పెంచాలని, ఆహార భద్రత కు అవసరమైన నిధులు కేటాయించాలని, కార్మికులు హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీ లో జరిగే మహారైతు, కార్మిక ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, శ్రామిక ప్రజల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా విస్తత ప్రచారం నిర్వహించి ఏప్రిల్ 5న ఢిల్లీలో 10 లక్షల మంది రైతులు, కార్మికులతో మహా ప్రదర్శన జరుగుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు పేరుతో అభివద్ధి మంత్రంజపిస్తూ వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. మహారాష్ట్రలో రైతు 512 కేజీలు ఉల్లిపాయలు మార్కెట్ లో విక్రయం చేయగా రైతు చేతికి వచ్చిన బ్యాంక్ చెక్ రూ.2లు మాత్రమేనని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెపి వ్యవసాయం నుంచి రైతులు పారిపోయి పరిస్థితులు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఎరువుల సబ్సిడీ రూ.50వేల కోట్లు తగ్గించటం ద్వారా వ్యవసాయ పరిశోధన



సంస్థలకు నిధులు కేటాయింపు చేయకుండా భారత పత్తి సంస్థ సీసీఐ, భారత ఆహార సంస్థ ఎఫ్‌సీఐ మూసివేసే చర్యలు చేపట్టారన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులు, శ్రామిక ప్రజలు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. గ్యాస్ బండ ధరను విపరీతంగా పెంచిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటేలా పెంచాడన్నారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుతూ గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని ఆయన పులుపునిచ్చారు. ప్రజల మధ్య విద్వేష రాజకీయాలను అవలంభిస్తూ, ప్రజావ్యతిరేక చర్యలకు పూనుకోవటం దారుణమన్నారు. అంబానీ, ఆదానీలకు దేశంలోని సహజ వనరులను, దేశ సంపదను మోడీ దోచిపెడుతున్నాడని విమర్శించారు. అందుకే ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని బుర్ర ప్రసాద్ పిలుపునిచ్చారు.

రైతు సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎం. చుక్కయ్య మాట్లాడుతూ మార్చి 5 నుండి 11 వరకు మండల కేంద్రాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని , మార్చి 12 నుంచి 25 వరకు గ్రామగ్రామాన పాదయాత్రలు, జాతాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రాములు, జిల్లా నాయకురాలు స్వరూప, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, జి.ప్రభాకర్ రెడ్డి, శ్రామిక మహిళా సంఘం నాయకురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.







గట్టు మల్లన్న హుండీల లెక్కింపు



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని మల్లికుదుర్ల శివారులోని గట్టు మల్లికార్జునస్వామి హుండీలను ఈఓ అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ ధర్మాదాయ వరంగల్ డివిజన్ పరిశీలకులు జి.సంజీవరెడ్డి, ఉత్సవకమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్‌ల ఆధ్వర్యంలో శనివారం లెక్కించారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 3 నెలలకు సంబంధించిన 8 హుండీలను తెరిచి లెక్కించగా, రూ.2,23,986 లు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేష్, డైరెక్టర్ లు కుమారస్వామి, శ్రీలత రవీందర్, చేరాలు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, మహేష్ శర్మ, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌బీఎం శిక్షణ



నవతెలంగాణ-పర్వతగిరి

గత రెండురోజులుగాజరుగుతున్న ఎస్‌బీఎం ఫేస్-2 శిక్షణా కార్యక్రమాలు శనివారం నాటికి మూడ వ రోజుతో శిక్షణలో భాగంగాముగిశాయి. ఈకార్యక్ర మంలో భాగంగా ఐదుఅంశాలపై బృందాలుగా చేసి ఓడిఎఫ్ సుస్థిరత, ఘనవ్యర్థాలు తొలగింపు, వాడిన నీరు(మురుగు నీరు) పరిష్కరించుకొనుట, ప్లాస్టిక్ నిర్మూలన, విజువల్ క్లీన్లినేస్ అంశాలపై సమస్యలు గుర్తించి పరిష్కా రాలు చూపేలా చార్ట్‌పై చెప్పించటంతోపాటు అన్నిగ్రామాల్లో కూడా సర్వే చేసి గ్రామ స్వచ్ఛత ప్లాన్ పూర్తి చేసి డిఆర్‌డిఏ కార్యాలయానికి పంపినట్లు ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు.

గ్రేటర్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా



కేయూసీ క్రాస్‌రోడ్‌వద్ద అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ మహా నగరంలో కొనసాగుతున్న, పూర్తైన అభివృద్ధి పనులను బిల్లుల చెల్లింపు నిమిత్తం అధికారులతో కలిసి పరిశీలించారు. 6వ డివిజన్‌లోని మర్కజీ పాఠశాల సమీపంలో నిర్మించిన సీసీరోడ్డు, 1వడివిజన్ మంత్రపురి కాలనీలో నిర్మించిన సీసీరోడ్ల పనుల బిల్లులచెల్లింపు నిమిత్తం పరిశీలించారు. 55వ డివిజన్ గోపాల్‌పూర్ ప్రాంతంలో నిర్మించనున్న రెండు అంతర్గత రహదారుల ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. కేయుసి క్రాస్‌రోడ్ వద్దఏర్పాటు చేయనున్న అన్నపూర్ణ క్యాంటీన్ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించి సమర్థ నిర్వహణ నిమిత్తం అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట సిహెచ్ఓ శ్రీనివాస్ రావు, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సారంగం, ఏఈ హరి ఉన్నారు.

ఎన్జీవో సంస్థ ప్రతినిధుల బృందం పర్యటన

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని పెరుమాండ్ల గూడెంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న ఆర్గానిక్ రైతులను వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్జీవోసంస్థ ప్రతినిధుల బృందం శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయంపై పూర్తి సమాచారం, సమస్యలు తెలుసుకునేందుకై ఆర్గానిక్ ప్రాక్టీసెస్‌ను చూసిన అనంతరం మండలంలోని ఒంటిమామిడిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ సింగిరెడ్డి సునీతరెడ్డి, ఆర్గానిక్ సీనియర్ కోఆర్డినేటర్ మూల మహేష్, కోఆర్డినేటర్ శంషుద్దీన్, గ్రూప్‌లీడర్లు కూస చిరంజీవిరెడ్డి, తక్కలపల్లి స్వరూప, ఆర్గానిక్ రైతులు పాల్గొన్నారు.

బీమా కుటుంబానికి ధీమా

నవతెలంగాణ-సంగెం



భీమా మన కుటుంబానికి మనం లేని సమయంలో ధీమగా ఉంటుందని సర్పంచ్ కక్కేర్ల కుమారస్వామి అన్నారు. శనివారం పల్లారుగూడ గ్రామ పంచాయతీ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంక్, మచ్చాపుర్‌శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో వివిధ కారణాలతో చనిపోయిన ఖాతాదారుల కుటుంబీకులకు బీమాసొమ్మును చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సమావేశానికి సర్పంచ్ అధ్యక్షత వహించి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీమామనిషికి చాలా అవసరమని, అది మన మీద ఆధారపడి ఉన్న కుటుంబీకులకు మనంలేని సమయంలో ధీమాగా ఉంటుందని అన్నారు, బ్యాంక్ ప్రతినిధులు ప్రజలకు భీమాపై అవగాహన కల్పించారు. శ్రీరమోజు బిక్షపతి కుటుంబానికి రూ.20 లక్షల చెక్కు, పొడేటి అజయ్ కుటుంబానికి రూ.2 లక్షలు, శ్రీరాముల తులసిరాం కుటుంబానికి రూ.2 లక్షలచెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఉప సర్పంచ్ కోడూరిరఘు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులకల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'మన ఊరు మనబడి, మనబస్తీ-మనబడి' కార్యక్రమానికి పెద్దపీట వేస్తూ నిధులు కేటాయిస్తుందని 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ అన్నారు. శనివారం మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తేజస్వి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు పూసారం, సులోచన, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, కాంట్రాక్టర్ జానీ పాషా, డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి.సద్దాం, చాగంటి కిరణ్‌లు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని సర్పంచ్ వెల్దె సుజాత సారంగం, ఎంపిటిసి మహేందర్ , ఉపసర్పంచ్ నరసింహ రాములు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అష్టోత్తర శతఘటాభిషేకం తో శనివారం బ్రహ్మోత్సవాలను ఘనంగా ముగించారు. అర్చకులు ప్రధానఆలయంలో 108 కలశాలను వరుసగా పేర్చి వేదపండితుల మంత్రోచ్చారణలు పారాయణీకుల పారాయణాలు యజ్ఞీకులు రుత్వికులమూలమంత్ర మూర్తిమంత్ర హెూమాలు జపాల మధ్య మంగళ వాయిద్యాల హెూరు నడుమ కలశాలకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం 108 కలశాల్లో ఉన్న మంత్రజలంతో స్వామివారికి ప్రధానఅర్చకులు కశివొజ్జల శివకష్టాచార్యులు, రణదీర్‌శర్మ, సాయిశర్మ, కౌశిక్‌శర్మలు అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలో వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ, కుల పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం

నవతెలంగాణ-వేలేరు

మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో వేలేరు మండలం కన్నారంలో పొద్దుతిరుగుడు పంటలో క్షేత్ర దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సౌమ్య సేద్య విభాగంవారు పొద్దు తిరుగుడు పంటలలో అధిక దిగుబడులు సాధించ డానికి పాటించవలసిన మెళకువలను వివరించారు. అలాగే పూత సమయంలో, తల వేసే సమయంలో తల పరిమాణం ఎక్కువగా పెరగడానికి రెండు గ్రాముల బోరాన్ లీటర్‌నీటికి కలిపి పిచికారి చేయవలసిందిగా సూచించారు. పంట మార్పిడి చేయాలని సూచించారు. సస్యరక్షణ విభాగం డాక్టర్ రాజు మాట్లాడుతూ రైతులు ఇమీడక్లోప్రిడ్ అనే రసాయన మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలని దీని ద్వారా తొలి దశలో రసం పీల్చే పురుగులను, తల వేసే సమయంలో నోవలురాన్‌ను పిచికారీ చేస్తే శనగ పచ్చ పురుగును నివారించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సంఘం సభ్యులు శ్రీను, రైతు కోఆర్డినేటర్ కొమురయ్య పాల్గొన్నారు.



పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి







నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్‌ధరలను నిరసిస్తూ ఏసిరెడ్డినగర్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కట్టెల పొయ్యి పెట్టి గ్యాస్ బండకు పూలమాలవేసి వినూత్నంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కూరేళ్ల రాధ అధ్యక్షత వహించగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగింటి రత్నమాల మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు బిజెపి ప్రభుత్వం విపరీతంగా పెంచడం సరైంది కాదని ఒకవైపు పేదరికంతో నిరుద్యోగంతో పేదలు,అట్టడుగు వర్గాల ప్రజలు సతమతం అవుతుంటే ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపడం సరైందికాదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టేటప్పుడు రూ.550లు ఉన్న గ్యాస్‌ని ఏకంగా రూ.1250లకు పెంచడం కార్పొరేట్లకు లాభాలు చేకూర్చడమేనన్నారు. ఒకవైపు ఆదాని అంబానీలు కోట్ల రూపాయలు దండుకొని బ్యాంకులను దోచుకుంటూ ప్రజల కష్టార్జితాన్ని బొంచేస్తుంటే పేదలపై భారాలు మోపడం బి జే పీ ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. వెంటనే ధరలు తగ్గించి సబ్సిడీతో కూడిన గ్యాస్ అందించాలని పేదలకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవ సర సరుకులు దించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఐద్వా కమిటీ సభ్యులు టి భవాని, ప్రత్యూష, జ్యోతి, వాణి, దివ్య, జ్యోతి, జమున తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నల్లబెల్లి : కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య , మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అంగడి పుష్పలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారంఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, పుష్పలు మాట్లాడుతూ వంటగ్యాస్‌ధర రోజురోజుకు పెంచుతూ రూ.1176 లకు పైగా పెంచడం ద్వారా మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారంపడుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి పైవంటచేసి కన్నీరు తెప్పించేలా చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించకుంటే ప్రజల భాగస్వామ్యంతో రోజురోజుకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజు, జయలక్ష్మి లక్ష్మి, లలిత, శివాని, రాణి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ.50లు పెంచినందుకు నిరసనగా, భారత కమ్యూనిస్టు పార్టీ ఎలుకతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో, బస్టాండ్ కూడలిలో రాస్తారోకో చేయడం జరిగింది .పెంచిన ధర తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, చమురు ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామని మండల కార్యదర్శి రాములు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల పట్ల విశ్వాసంకలిగే విధంగా వ్యవహరించకపోతే, భవిష్యత్తులో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, నిమ్మల మనోహర్, మర్రిపల్లి తిరుమల, గడ్డం లలిత ,పంబాలస్వామి, పట్నం మర్రివిజయ్, ఇంజాల పోశయ్య, మంత్రుతి మల్లయ్య, సూర మొగిలి,కుమార్ స్వామి, మోహన్‌రెడ్డి,అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

మోడల్ ఉమ్మడి స్మశాన వాటికకు రంగం సిద్ధం చేయండి

ఐబీ, రెవెన్యూ, ఎన్‌హెచ్ అధికారులతో ఎన్‌ఓసీ తీసుకోండి

కార్పోరేషన్ అధికారులకు కమిషనర్ ప్రావీణ్య ఆదేశాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం ఉమ్మడి స్మశాన వాటికను హసన్‌పర్తి పెద్ద చెరువు కట్ట సమీపంలో మోడల్ ఉమ్మడి స్మశాన వాటిక నిర్మాణ పనులకు అన్ని అనుమతులు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ప్రావిణ్య కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్‌తో పాటు కార్పోరేషన్ అధికారులతో కలిసి కమిషనర్ ప్రావీణ్య శనివారం ఉమ్మడి స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హసన్‌పర్తి పెద్దచెరువు సమీ పంలో ఉమ్మడి స్మశానవాటిక నిర్మాణ పనులను వేగవంతం చేయాలంటే ముందుగా ఎన్‌హెచ్, ఐబీ, రెవెన్యూశాఖ అధికారుల నుంచి అన్నిఅనుమతులు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఈ స్థలం నేషనల్ హైవేతో పాటు ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్నందున వారి నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చెరువు కట్ట నుంచి 30 మీటర్ల పరిధి బఫర్ జోన్ ఉన్నందును ఇక్కడ ఉమ్మడి స్మశాన వాటిక నిర్మాణానికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబందిత శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఈస్థలంఎవరి స్వాధీనంలో ఉందో వారి నుంచి కూడా అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. సత్వరమే కార్పోరేషన్ నుంచి సంబందిత శాఖల అధికారుల అనుమతులను కోరుతూ ఫైల్ పంపించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉమ్మడి స్మశాన వాటిక స్థలం నిర్మాణం కోసం వివిధకులాలకు చెందిన కుల పెద్దలు తమ స్థలాలను స్వచ్ఛందంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ప్రస్తుతం ఈ స్థలం పెద్ద చెరువు కట్ట బఫర్ జోన్‌లో ఉన్నందున ఐబీఅధికారుల నుంచిఎన్‌ఓసీ కోసం మేము ప్రయత్నం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుత చెరువుకట్ట సమీపంలోని ఖాళీ స్థలంలో కుడా రోడ్డు మినహాయించి స్మశాన వాటిక నిర్మాణం చేపడితే అన్ని కులాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించి కమిషనర్ ఉమ్మడి స్మశానవాటిక నిర్మాణ పనుల వేగవంతానికి తక్షణ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట ఇఇ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ దొడ్డపాటి హరికుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్ తోట సురెందర్, రాజు, సీఎంహెచ్ఓ రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భాషనాయక్, భీమయ్య, జవాన్లు సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి : పెద్దిస్వప్న



నవతెలంగాణ-నర్సంపేట

క్యాన్సర్‌పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని జెడ్పీ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. శనివారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో కస్తూరిబాయి మహిళ మండలి, ఐఎంఏ మహిళా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్వప్న మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యరక్షణ పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. స్త్రీ జన్మ ఎంతో గర్వించదగినదనీ బ్యాలం నుంచి స్త్రీగా అనేక రకాలైనా కష్టాలను ఎదుర్కొంటూ విజయాలను సాధించే క్రమంలో ఒత్తిడిలకుగురై ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మహిలల్లో క్యాన్సర్ చిన్న వైరస్‌గా మారి 10 ఏళ్ల తర్వాత తీవ్రరూపం దాల్చుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి సరైన చికిత్స తీసుకొంటూ తగు జాగ్రత్తలు పాటించినట్లయితే కాన్సర్‌ను నుంచి బయటపడొచ్చని సూచించారు.ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పీ.భారతి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. తేలికపాటి లక్షణాలు కన్పించగానే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముందుజాగ్రత్తలు తీసుకున్నట్లయితే క్యాన్సర్ వచ్చే అవకాశమే లేదన్నారు. ఈవైద్య శిబిరంలో 100 మందికి స్క్రీనింగ్ చేసి తగే విధంగా మందులను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చామర్తి నందకిషోర్, డాక్టర్ ఉజ్వల, డాక్టర్ సుజాతారాణి, డాక్టర్ నవత, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సింధూ, డాక్టర్ వనజ, డాక్టర్ వాసవి, డాక్టర్ భావన, డాక్టర్ సౌమ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ఎంపీపీ మోతె కలమ్మ, కౌన్సిలర్‌లు రాయిడి కీర్తి, దార్ల రమాదేవి, బానాల ఇందిర, గందె రజిత, వేల్పుగొండ పద్మ, రామసహాయం శ్రీదేవి, కోఆప్షన్ సభ్యులు నాయిని సునిత, పరికి జ్యోతి, కస్తూరిబాయి మహిళా మండలి నాయకురాలు గుర్రపు అరుణ, పెండెం రాజేశ్వరీ, నల్లా భారతి, వాసం కరుణ, చిలువేరు రజిని భారతి, వేముపల్లి ఉమాదేవి, గొర్రె రాధ, తక్కలపెల్లి ఉమాదేవి, గన్నోజు జయప్రద, కొయ్యడి సరళ, అన్నపూర్ణ, ఉగ్గిడి శ్యామల, భక్తిని శిరీష, నాంపెల్లి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి

నవతెలంగాణ-మట్టెవాడ



నిత్యం ప్రజలకు సేవ చేస్తూన్న ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు ఉత్సాహాన్ని కలుగజేస్తాయని టీఎన్జీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జేల రామకిషన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం వరంగల్ నగరంలోని ఓసిటీ ఇండోర్ స్టేడియంలో మహిళ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా టీఎన్జీవోస్ నాయకులతో కలిసి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఉద్యో గులు పని ఒత్తిడిలో ఉంటారని మహిళా ఉద్యోగులకు క్రీడలు ఉల్లాసంతో పాటు ఉత్సాహాన్ని మానసిక ప్రశాంతతను కలుగచేస్తాయని అన్నారు. మహిళా దినోత్సవాన్ని టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మహిళా ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా క్రీడల యువజన సంక్షేమ అధికారి ఇందిరా విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు ఉద్యోగులు పనిభారంతో తమఆరోగ్యాన్ని మరిచి పోతారని, ఆరోగ్యం కోసం యోగా, క్రీడలు ఎంతో దోహద పడతాయని ఉద్యోగులు విధిగా యోగాతో పాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానంద, ఉపాధ్యక్షులు గద్దల రాజు, జిల్లా సహాయ కార్యదర్శి రమాదేవి రజిత జ్యోతి గణేష్ ఐసిడిఎస్పురం అధ్యక్షురాలు రాజేశ్వరి, వెటర్నరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, అంగన్వాడి టీచర్ నాయకురాలు భవాని శ్రీలక్ష్మి సునీత రమాదేవి రజిత ఉద్యోగ సంఘ నాయకురాలు కష్ణవేణి రజిత అమరావతి శ్రీ లక్ష్మీ స్వరూప శైలజ తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుండీల్లో మాంసాహారం వేయవద్దు

నవతెలంగాణ-హన్మకొండ

నగర ప్రజలు చెత్తకుండీలలో లేదా పరిసర ప్రాంతాల్లో మాంసాహారం వేయకూడదని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా చెత్తను రీసైక్లింగ్ చేసే విధానం గురించి ప్రజల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం బాలసముద్రం కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో చెత్తకుండీలను పరిశీలించగా కాలనీవాసులు విచక్షణ రహితంగా చెత్త కుండీలో పక్కన పాడైన కూరగాయలతో పాటు నాన్ వెజ్ ను వేస్తున్నారని దీనివల్ల కుక్కలు ఈ ఆహారం తిని కుక్కలు రెచ్చిపోయి రోడ్డుపైన స్వైర విహారం చేస్తున్నాయని పిల్లలపై కూడా దాడి చేస్తున్నాయని ఈ మధ్యన కుక్కలు ఒక పిల్లవాడిని చంపిన సంఘటనలు గుర్తు చేశారు. ఇకనైనా చెత్త కుండీల పక్కన నాన్ వెజ్ వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వికలాంగులకు అండగా ప్రభుత్వం : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హన్మకొండ



తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్‌అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తనని కలవాలని వచ్చిన వికలాంగులను చూసి క్రిందికి వచ్చి వారితో పాటు మెట్ల మీద కూర్చొని వారికి నేనున్నాను అని ధైర్యాన్ని నింపారు. కాసేపు ముచ్చడించి వారి స్థితిగతులు తెలుసుకున్నారు. వారు త్రిచక్ర మోటార్ వాహనాలు కావాలి అని అడగడంతో తక్షణమే స్పందించిన చీఫ్‌విప్ మంత్రి, కార్పొరేషన్ చైర్మన్‌తో మాట్లాడి అర్హులైన లబ్దిదారులకు త్వరగా వాహనాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధికి చిరునామా 'వరంగల్ తూర్పు'

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



అభివృద్ధికి కేరాఫ్‌గా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం 27వ డివిజన్ దయానందకాలనీలో శ్రీరత్నగర్భ గణపతి దేవాలయాన్ని ఎమ్మెల్యే నరేందర్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నానన్నారు. దయానంద కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. కాలనీకి కూతవేటు దూరంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, బస్‌స్టేషన్ ఉండడంవల్ల ఈ ప్రాంతంలో భూముల విలువ మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకులఅనిల్ కుమార్, జెడ్ఆర్సిసి మెంబర్ సునీల్, నాయకులు జారతి రమేష్, రమేష్‌బాబుపాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో శనివారం కెవిపిఎస్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా స్థానిక ఎస్సై డి.దేవేందర్, పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్, అన్నారం షరీఫ్ సర్పంచ్ యశోదబాబుల చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డైరీలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ముఖ్యమైన జీవితవిశేషాలు, ఎస్సీ,ఎస్టీల హక్కులు, సమాచార హక్కుచట్టం, ఎస్సీఎస్టీ రాష్ట్ర, జాతీయ కమిషన్ పూర్తి వివరాలు, రాష్ట్రం, దేశం సమాచారం, ఎస్సీ,ఎస్టీల కేసుల వివరాలు చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, వీటన్నింటినీ క్రోడీకరించి వారి హక్కుల్ని తెలియజేసే విధంగా ఈ డైరీని ముద్రించడం కెవిపిఎస్ సామాజిక దక్పథానికి నిదర్శనమన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ డైరీ ద్వారా చట్టాల గురించి అవగాహన కలిగి కెవిపిఎస్ చేసే పోరాటాల్లో భాగస్వాములై, కుల, మత అంతరాలు లేని సమసమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు ఆబర్ల రాజుకుమార్, జడల కృష్ణ, ఎస్కే మైబెల్లి, భాషామియా, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికలను చైతన్యవంతం చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

వైద్య విద్యార్థి ప్రీతి ఆత్మహత్యతోపాటు పలుప్రాంతాల్లో విద్యార్థుల పరంగా జరుగుతున్న విచారకరమైన సంఘటనలు పునరావతం కాకుండా పాఠశాల స్థాయిలోనే చైతన్యవంతం చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి కోరారు. కాజీపేట ఫాతిమానగర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూవిద్యావ్యవస్థలో లోపాలు తీవ్రమవుతున్న నేపథ్యంలోహత్యలు,ఆత్మహత్యలు పెరుగుతు న్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఆటంకాలు ఎదురైనా ధీటుగా ఎదుర్కొనేలా పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం లక్షణాలనుపెంచేలా ప్రభుత్వం విద్యాశాఖను ఆదేశించాలని కోరారు. చదువుపరంగానేకాకుండా మానసిక అభివృద్ధి జరిగేలా పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహిం చాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యుత్ మోటార్ చోరీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యుత్‌మోటర్, పైపులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన మండల కేంద్రంలోని శంకరం తండాలో శనివారం వెలుగులోకి వచ్చింది. బాధిత రైతు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, ఇదే తాండకు చెందిన జరుపుల బాలు అనే వ్యక్తి తన వ్యవసాయ బావి వద్ద ఉన్న కెనాల్ కాలువలో 5 హెచ్‌పి టెక్సమో నీళ్ల మోటార్ ను అమర్చి మొక్కజొన్న పంటకు నీరు అందిస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తన మోటా రు, పైపులను దొంగిలించారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

తనికాకు కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలి



నవతెలంగాణ-బయ్యారం

ఫారెస్ట్ రేంజ్ అధికారులకు మండల అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. 50 ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని, ఇతర పనులకు 30 శాతం అదనంగా ఇవ్వాలని, తునికాకు మోడెం వితతంగా కొట్టించాలని, పెండింగ్ బోనస్‌ను వెంటనే చెల్లించాలని, రద్దు చేసిన యూనిట్లను వెంటనే ప్రారంభించాలని, ఆకు సేకరించేటప్పుడు ప్రమాదానికి గురై మరణించిన వ్యక్తికి 10 లక్షల రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి తోకల వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు బానోతు హెరాలీ, నిమ్మరబోయిన సాదేవ్, కొత్త రాందాస్, ఎర్రమళ్ళ చిన్న వెంకన్న, ఈడ బోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

మెడికల్ కళాశాల అభివృద్ధి పనులపై, వసతులు, వనరుల కల్పనపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి అని శనివారం హైదరాబాదులో మంత్రి హరీష్ రావును మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కలిసి విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. మానుకోట జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, పక్కాగృహాల మంజూరు అంశంలో మీ సహకారం కావాలి అని విజ్ఞప్తి చేశారు. మానుకోట అబివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్నేని వెంకన్న, ఎం.డి.ఖాసీం, లక్మన్ రావు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్‌లో శనివారం హెచ్ఎం, కరస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి సమక్షంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డిఇఓగా వి.అక్షయ, ఎం.ఇ.ఓగా కె.కావ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం.హర్షిత్, చైర్మెన్‌గా సిహెచ్.అఖిల్, కొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. సీనియర్ ఉపాధ్యాయులు నేలకొండ భాస్కరచారి, అనిత, ఎనగందుల చంద్రమోహన్, ఎనగందుల మురళి మోహన్,అనితలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ఉత్తమ బోధకులకు షీల్డ్‌లను అందజేశారు. విద్యార్థులు ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు నిర్మల, నీరజ, అప్సర విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు. డీఈఓగా వీ సంజయ్, హెచ్ఎంగా దాసరి స్ఫూర్తి, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సోషల్, డ్రాయింగ్, పీఈటీ ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన, త్రిష, శ్రీజ, సందీప్, గంగోత్రి, సంధ్య, మధు, అనూష, రాజేశ్వరి, మహేష్‌లకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహమాన్ మాట్లాడుతూ పిల్లలను ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంలో మార్పు వస్తుందని చెప్పారు. దేశానికి వెన్నెముక రైతు అయితే సమాజానికి వెన్నెముక ఉపాధ్యాయుడు అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ రాజ్, నాగేశ్వరరావు, సత్యం, సతీష్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి, పుష్పలీల, సోనీ, సతీష్ కుమార్, శ్రీలత పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలల్లో స్వయంపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మంగపేట, కమలాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలనా దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు మాట్లాడుతూ ప్రతీ రోజుకు భిన్నంగా తాము తోటి స్నేహితులకు పాఠాలు భోధించడం మంచి అనుభూతి కల్గిందన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమానికి ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ స్వయంపరిపాలనా దినోత్సవంలో కనబడుతుందని, మంచి పరివర్తనకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్.రాజేష్ కుమార్, పొదెం మేనక, ఉపాధ్యాయులు జి.రాయప్ప, ఎం.నాగేశ్వరరావు,ఏ.వెంకటరమణ, ఎస్.అనంతరావు, ఎల్.నరసింహ, కె.వెంకటేశ్వర్లు, హరినాథ్, సత్యనారాయణ, లక్ష్మణ్, రజిని, రమేష్, నసీమ్, క్రాంతి, గణేష్, శ్రీనివాస్, శివకుమార్, మాధురిదేవి, వెంకటేశ్వర్లు, పద్మావతి, నాగేశ్వరరావు, సతీష్ కుమార్, వెంకటేశ్వర్లు, నర్సింహారావులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించిన వేళ



నవతెలంగాణ-ములుగు

విద్యార్థిని ఉపాధ్యాయులై పాఠాలను బోధించి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం జరగగా అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్నం విజయమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ రకంగా పాఠశాల జీవితంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించడం చాలా అదష్టంగా భావిస్తున్నామని విద్యార్థులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈరోజు కార్యక్రమం విజయవంతం కోసం ఎటువంటి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారో అదేవిధంగా జీవితంలో కూడా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడం కోసం ప్రణాళిక ఏర్పాటు చేసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యాబోధనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం క్యాతం రాజేందర్, పిట్టల మల్లయ్య, బానోతు దేవ్ సింగ్, శిరుప సతీష్ కుమార్, తోట చంద్రమౌళి, గుండేటి మమత, సంఘ చేరాలు పోరిక వసంత, శివ శివనాథుని శారద, బైకానీ రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రపర్యటన

నవతెలంగాణ- ములుగు

విద్యార్థులకు క్షేత్ర పర్యటనలతో విజ్ఞానాత్మక కళ అనబన్యాలు దోహదపడతాయని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బరిగలపల్లి ప్రధాన ఉపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న తెలిపారు. మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం విజ్ఞాన విహార యాత్ర చేశారు. ఇందులో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల బరిగలపల్లి, జంగాలపల్లి,బంజరుపల్లి,సిఐఎస్ఐ-ములుగు పాఠశాలల విద్యార్థులు కలిసి వెళ్లారు. ఇందులో చారిత్రక ప్రదేశాలైన, వేయిస్తంభాల దేవాలయం,జంతు ప్రదర్శనశాల,ఖిలా వరంగల్, భద్రకాళి దేవాలయం ప్రదేశాలు చూపించారు. ఇలాంటి ప్రదేశాలు చూపించడం వల్ల విద్యార్థులలో విజ్ఞానాత్మక, కళా నైపుణ్యాలు పెంపొందించడానికి దోహదపడతాయని ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల ల ఉపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న,పోరిక రతన్ సింగ్,సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,మరిపల్లి శ్రీలత, చిగురు మహేందర్, అజ్మీర శారద, ఈక మల్లయ్య, బొల్లెపెల్లి బలరాం, రమేష్ రతన్, వైనాల గీత పాల్గొన్నారు.



పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న ...

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

పీఓడబ్ల్యు పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన బోయిన అనసూయక్క పిలుపునిచ్చారు. శనివారం ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవంలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి మదర్ తెరిసా సెంటర్ మీదుగా అండర్ బ్రిడ్జి నుండి ప్రభుత్వ ఆస్పటల్ నెహ్రూ సెంటర్ ఇంద్రగాంధీ సెంటర్ మీదుగా కోర్టు సెంటర్ వరకు ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో డప్పు డాన్స్ కోలాటం నృత్యాలుతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సభకు పిఓడబ్ల్యూ పట్టణ కార్యదర్శి ఎండి కవిత అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా అనసూయక పాల్గొని ప్రసంగిస్తూ బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి మనువాదం పేరుతో పురుషాధిపత్యాన్ని పెంచి పోషించడం కోసం భావవాదంతో పురుషాధిపతి అని స్థిరీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు హత్యలు అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విపలమైనాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో విద్యాలయాల్లో ర్యాగింగ్ పేరుతోటి వికృత చేష్టలు నిర్వహిస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదని, వీటన్నిటికీ కారణం మద్యం మత్తు పదార్థాల అరికట్టకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతూనేఉన్నాయి.ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తెచ్చామని చెప్పుకుంటున్న వాటిని అమలులో పారదర్శకత లేదని పేదవాడికో న్యాయం ఉన్నోడికో న్యాయం లేక లాగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన చట్టాలను అమలు చేయాలని దేశంలో రాష్ట్రంలో మత్తు పదార్థాలను, మద్యం, అశ్లీల సినిమాలను, అశ్లీల సాహిత్యాలను సీరియల్ అరికట్టాలని డిమాండ్ చేశారు. వీటికి వ్యతిరేకంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మెహబూబా, డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న, నాయకురాలు మంద పద్మక్క, సామ రజిత, ఎస్.కవిత, ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కుక్కమూడి అనిత, జయమ్మ, పట్టాభిరామ, జయలచ్చమ్మ, దుర్గ, కోమల, శ్రీలత, ఉమా,భూక్యపద్మ, సునీత, సుజాత, పాల్గొన్నారు.




పిఓడబ్ల్యు పోస్టర్ అవిష్కరణ

కేసముద్రం రూరల్ : మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కేసముద్రం మార్కెట్ యార్డులో జిల్లా నాయకురాలు శివారపు శారద అధ్యక్షతన ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు జక్కుల కొమురక్క మాట్లాడుతూ మహిళాభివృద్ధి దెబ్బతీసే స్త్రీ,పురుష అసమానతలు పెంచి పోషించే బ్రాహ్మణీయ పితృస్వామిక పాలకులకు వ్యతిరేకంగా మహిళలలు పోరాడాలన్నారు. సమాజంలో మహిళల పట్ల నేటికీ వివక్షత కొనసాగటం సిగ్గుచేటని, పురుషాధిక్య సమాజంలో మహిళల పై అగయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయని స్త్రీ పురుష సమానత్వం పై మహిళలు సంఘటితంగా పోరాడాలని అన్నారు. పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు శివారపు శారద మాట్లాడుతూ మెడికల్ విద్యార్థిని ప్రీతిని వేధింపులుకు గురి చేయడం వల్ల ఆత్మహత్యకు పాల్పడిందని కాలేజీ యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకుని ఉంటే మెడికల్ విద్యార్థిని ప్రీతి సజీవంగా ఉండేదని ప్రీతి మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, సైఫ్ పై అత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తురక రాధ, ఆంగోతు తార, కళ్లెం సుగుణమ్మ, లక్ష్మి, సారమ్మ, రామ తార, కాసు శాంత, సంద పద్మ, భూక్య నీలమ్మ, మీ లక్ష్మి, తార,తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ మన ప్రగతికి మూలమని గుర్తుంచుకోవాలి

జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితా శివజ్యోతి



నవతెలంగాణ-ములుగు

సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ మన ప్రగతికి మూలం అని గుర్తుంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ సూచనల మేరకు ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ జయలక్ష్మి అధ్యక్షతన మహిళా చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితా శివజ్యోతి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి 8 నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామనీ, ఈ 2023 సంవత్సరం మహిళా దినోత్సవం యొక్క థీమ్ డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ అని తెలిపారు. నేటి సమాజంలో ఉన్నత స్థానంలో ప్రతీ రంగాలలో మహిళలు రాణిస్తున్నారు. మహిళల కోసం ఎన్నో రకమైన చట్టాలు ఉన్నాయనీ,ప్రతీ చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలనీ, స్త్రీ మూర్తులు ఆత్మగౌరవంతో స్వశక్తితో తమఆర్థిక అవసరాలను తామేస్వయంగ నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకొని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేస్తూనే ఉన్నారనీ తెలిపారు. ఏ రంగంలోనూ తక్కువ కాదని వారిని వారు ప్రతిక్షణం నిరూపించుకుంటున్నారనీ, విద్య, వైద్య వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ ఇవి కాకుండా చివరగా ఇంటి బాధ్యతలు నిర్వర్తించే మహిళాగా ఓ గృహిణిగా పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు నిరంతరం వేస్తున్నారన్నారు. మహిళని గౌరవించాలి వారిని తక్కువగా చూడడం కించపరచడం లాంటివి చేయకూడదనీ, వాళ్లు కూడా మగవారిలానే చదువుకుంటున్నారనీ, ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. పురుషులతో పాటుగా స్త్రీలకుకూడా సమానంగా అవకాశాలు,హక్కులు మొదలైన వాటికి కల్పించడం జరిగిందన్నారు. స్త్రీలు చదువుకోవడం వల్ల నేడు స్త్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా తనంతట తానే నిలబడే శక్తిని సంపాదిస్తుందనీ, స్త్రీ విద్య, స్త్రీ సంపద అనేది పిల్లల, కుటుంబ భవిష్యత్తుకు, సమాజ శ్రేయస్సుకు, దేశ ప్రగతికి ఉపయోగపడుతుంది. అందుకే మహిళలు అక్షరాస్యులు అయితే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలు మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు న్యాయపరంగా సహాయం చేయడానికి ఎల్ల వ్పుడూ కృషి చేస్తూనే ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ డి రామమోహన్ రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జై సౌఖ్య, సబ్ రిజిస్టార్ తస్లీమా మహమ్మద్, జిల్లా పంచాయతీ ఆఫీసర్ వెంకయ్య, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈపి ప్రేమలత, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బాలుగు చంద్రయ్య, న్యాయవాదులు సిహెచ్.వేణుగోపాల చారి, మేకల మహేందర్, కన్నోజు సునీల్ కుమార్, సిహెచ్. రాజేందర్, సుమారుగా150మంది గ్రామ మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో వద్దిరాజు కిషన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, సోదరుల సహకారంతో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను వారి సోదరుడు వద్దిరాజు దేవేంద్ర శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలలిత మాట్లాడుతూ గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమానులైన వద్దిరాజు కిషన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోదరులు రూ.2 లక్షలు వెచ్చించి ఈ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయించారని తెలిపారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు పరిశుభ్రమైన నీటిని అందించాలని ఉద్దేశంతో ఈ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయించారని వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమానులు వద్దిరాజు కిషన్, రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, వారి సోదరులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, వజినపల్లి శ్రీధర్, గుజ్జునూరి బాబురావు పాల్గొన్నారు.


ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచాన్ని జయించాలంటే చదువే మార్గమని పాఠశాల ప్రిన్సిపాల్ మధు అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మానుకోటలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రశ్నపత్రాలను ప్రిన్సిపాల్ మధు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగకరమని, విద్యార్థుల మెదడులో భయం పోగొట్టేందుకు భవిష్యత్తులో రాసే కాంపిటీటివ్ ఎగ్జామ్లకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కలిగి ఉండాలని లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్, నాయకులు సింహాద్రి, పట్టణ నాయకులు ఉపేందర్, హరికృష్ణ, నితిన్ పాల్గొన్నారు.

గ్యాస్ ధరలపై ఐద్వా నిరసన



నవతెలంగాణ-జనగామ

పేద మధ్యతరగతి ప్రజలపై పెనుబారం పడుతున్న పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ కాలనీలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలు పెంచి కానుకగా ఇచ్చిందన్న ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రూ.450 ఉన్న గ్యాస్ ధర రూ.1150 కి ఈరోజు పెంచిందన్నారు. పేదలపై భారాలు వేస్తూ ఆదానీ అంబానీలకు దోచిపెడుతుందని, సామాన్య ప్రజలు పేదలు వాడే అటువంటి వస్తువులపై జిఎస్టి పేరుతో అధిక భారంమోపి కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు తగ్గించి వాళ్ళ మెప్పు కోసం బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వాపట్టణ సీనియర్ నాయకురాలు బూడిద అంజమ్మ,నాయకులు సుంచు ప్రభావతి, భానుప్రియ, ఫంగ సుజాత, నర్సమ్మ, జిల్లా సువర్ణ, గంగమ్మ, టి లక్ష్మి, ఎర్ర శాంతమ్మ, బూడిద భవాని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ పొంగులేటి

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయాన్ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా ప్రజా ప్రతినిధులు మంగళ హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ మా అభిమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని మిగిలిన మండలాల్లో సైతం మన కార్యాలయాలు అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతీ కుటుంభానికి ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తన్నా అండగా నిలుస్తున్న కోరం కనకయ్యకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. అనేక మంది బలిదానాలు తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, 9 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని, కేసీఆర్ హామీలు మాటలకే పరిమితమయ్యాయన్నారు. గారడి మాటలు చెప్పే ఈ ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందిని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, ప్రజాఅభీష్టం మేరకు నా రాజకీయ ప్రస్థానం ఉంటుందని తెలిపారు. ప్రజల హామీలను కేసీఆర్ నేరవేర్చలేదని,కెసిఆర్ ప్రభుత్వం కూలిపోయే సమయం దగ్గర పడిందని అన్నారు. నాలుగు సంవత్సరాల నుండి పదవి వున్న లేకున్న ప్రజలతోనే ఉన్నామన్నారు.ప్రజలే నాకు దేవుళ్ళని పేర్కొన్నారు. ఈకార్యాక్రమంలో గార్ల మండల జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ, మండల సర్పంచులు, ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బద్రుకు నివాళులు



నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ మండల మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు గుగులోత్ బద్రు అనారోగ్యంతో శనివారం మరణించారు. ఆయన మృతదేహం పై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్రు మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. అనునిత్యం పేద ప్రజల కోసం ఈ ప్రాంతంలో పని చేసినారని, భద్రు మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢమైన సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నాదెళ్ల పద్మ, మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు జంపాల వెంకన్న, కళింగ రెడ్డి, గంగరబోయిన రాజు, మందనపు రాజు, క్రాంతి, బిచ్చ నాయక్, వివిధ పార్టీల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం చేసిన సర్పంచ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ అండ్ సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి-రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీవాణి రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కొరకు ఎన్ఆర్ఈజీఎస్ నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి, వార్డ్ మెంబర్ సురేష్ రెడ్డి, కొండ సురేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు మంకు యాకుబ్ రెడ్డి, రమేష్, సూరయ్య, వెంకన్న, ప్రశాంత్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాలను అన్ని విధాలుగా అభివద్ధి చేయడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కొమ్మన్నపల్లి తండా గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ. 35 లక్షలతో చేపట్టే సీసీ రోడ్లు, రూ. 10 లక్షల సైడ్ డ్రైనేజీ,రూ. 10 లక్షల మెటల్ రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ పాడ్యా రమేష్ నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. అన్ని గ్రామాల్లో అవసరం ఉన్న విధులలో అంతర్గత రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. మంత్రి దయాకర్ రావు సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు మంగి, వార్డు సభ్యులు భీముడు, గుగులోతు రవి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసు, నాయకులు భూక్య మోహన్, గుగులోతు రవి, మల్లేష్, వినోద్ కుమార్, సంతోష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం రామచంద్రాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన15 లక్షల సీసీ రోడ్డు పనులను శనివారం గ్రామ సర్పంచ్ హాట్కర్ కల్పన రూప్ సింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఇబ్బందులు గుర్తించుకుని ప్రభుత్వం సీసీ రోడ్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం



నవతెలంగాణ-గార్ల

నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలను సీఎం కేసీఆర్ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్‌లు బానోత్ ఉష, గంగావత్ రుక్మీణీలు అన్నారు. మండల పరిధిలోని చిన్న బంజారలో 10 లక్షలు, చిన్న కిష్టాపురంలో 5 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణం కు గాను శనివారం శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా తండాలను గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం పల్లెల్లో నర్సరీ లు, క్రీడా మైదానాలు, పల్లె ప్రకతి వనాలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దిరాని అన్నారు.ఇప్పుడు అంతర్గత రోడ్ల అభివద్ధి కి నిధులు మంజూరు చేసిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి అశోత్ పరేంగన్,వార్డు సభ్యులు బి.నరేష్, పంచాయతీ కార్యదర్శులు బి.మంగిలాల్,సరిత,బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు బి.బాలు నాయక్, జి.హరి కిషన్,ఎన్.నరసింహ నాయక్,శేరిపురం సర్పంచ్ డి.సక్రు,గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

నాగులమ్మ జాతరకు ఆహ్వానం



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావుని శనివారం రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ మర్యాద పూర్వకంగా కలసి శ్రీ నాగులమ్మ జాతరకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ , బీజేపీ రాష్ట్ర రిసెర్చ్ పాలసీ సభ్యుడు భూక్య రాజు నాయక్, సేవా ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, జానాపట్ల జయ రాజు, గట్టుపల్లి అర్జున్, కొమరం నితిన్, చౌలం సాయి బాబు, కనుకుంట్ల నాగ రాజు, బోడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ సీపీఎస్ఈయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని జెడ్పీఎస్ఎస్ బయ్యారం హైస్కూల్ నందు మండల విద్యాధికారి పూల్ చంద్ చేతుల మీదుగా టీఎస్ సీపీఎస్ఈయు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుభూతంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ (పాత పెన్షన్)ను అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భానోత్ రవీందర్, దస్త గిరి, తావుర్య, రాంజీ, లింగరాజు, అరుణ, టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు భద్రు, వెంకన్న, రామ్ నాయక్, లింగ్యా నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలి





ఎమ్మెల్యే రాజయ్యకు గౌడ సంఘం వినతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో గౌడ కులస్తుల దైవమైన కంఠమహేశ్వర ఆలయం, ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంకై సహకరించాలని ఆలయ చైర్మన్ మంథపురం ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు శనివారం సంఘం నాయకులు కలిసి విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తనవంతుగా రూ. 20లక్షల సాయాన్ని అందించనున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సట్ల యాదగిరి, అంజయ్య, రామగోని సతీష్, కుర్ర ఉప్పలయ్య, సట్ల యాకయ్య, పల్లె లక్ష్మీ నారాయణ, శివాజీ, మంథపురం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.







త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి : గిరిప్రసాద్

నవతెలంగాణ-గార్ల

వేసవి కాలంలో మండల ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల గిరిప్రసాద్ మండల అధికారులను శనివారం ఒక ప్రకటనలో కోరారు. వేసవికాలంలో ప్రజలను దాహార్తి నుండి కాపాడాలని,అవసరమైన చోట మోటార్లు కాలిపోయాని, స్పేర్ మోటార్‌ను ఏర్పాటు చేయాలని, బోర్లను మరమ్మత్తులు చేయాలని, అవసరమైన చోట బోర్లకు కరెంటు మోటార్లు ఏర్పాటు చేసి, మరమ్మత్తులకు గురైనబోర్‌లకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. వేసవిలో మంచినీటి కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించి ముందస్తు ప్రణాళికలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని,వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరిచి లీకులను అరికట్టాలని అధికారులను కోరారు.

25 ఏళ్ల ప్రస్థానం అభినందనీయం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

సిద్ధార్థ విద్యాలయం 25 ఏళ్ల ప్రస్థానం అభినందనీయమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్‌లో సిద్ధార్థ విద్యాలయం 25 ఏళ్ల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లితో పాటు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులహని, విద్యార్థులకు 25 ఏళ్లుగా విద్యా బోధన అందించడం అభినందనీయమన్నారు.పాఠశాల మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, పాఠశాల కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ దేవి, శంతన్, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో దొంగను గుర్తించిన పోలీసులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), ధన్నసరి బ్రాంచి సిబ్బంది రాత్రి ఆఫీస్‌కి తాళంవేసి వెళ్ళగా, రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగ ఆ ఆఫీసు వెనకవైపు గల డోర్ పగలగొట్టి, ఆఫీస్‌లోకి చొరబడి కౌంటర్ తాళం పగలగొట్టి అందులో గల రూ.1,20,000/- రూపాయలు నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను దొంగిలించినాడు. ఇట్టి దొంగతనంపై గోపాల తిలక్ రెడ్డి కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసముద్రం ఎస్ఐ. సిహెచ్ రమేష్ బాబు కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు చేపట్టిరు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించి అనుమానితులను గుర్తించి, వారిపై నిఘా పెట్టి విచారణ చేయగా, ఇట్టి దొంగతనం చేసిన సకినాల సాయి కుమార్ ఎ.శ్రావణ్ కుమార్ గ్రామం ఉప్పరపల్లి, కేసముద్రం మండలం అనునతనిని గుర్తించి, అతనిని పట్టుకొని, అతని వద్ద నుండి దొంగిలించిన సొమ్ము నుండి నగదు రూ.97,000/- రూపాయలు, ఒక మొబైల్ ఫోన్‌ను రికవరీ చేయనైనది, అదే విధంగా దొంగతనం చేయుటకు ఉపయోగించిన అతని ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోనట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

పేద విద్యార్థులకు చేయూత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాలలోని చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, నోటు పుస్తకాలు లయన్స్ క్లబ్ తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తరుణి సంస్థ అధ్యక్షురాలు వజినపెల్లి దీప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులకు ఆదుకునేందుకు ఇలాంటి సేవా కార్యక్ర మాలను నిరంతరం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి వజినపెల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమా, సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి, ఎంపీటీసీ మేరుగు మాధవి, ప్రధానోపాధ్యాయులు భాస్కరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్నల్ మార్కులను శనివారం మండల నోడల్ ఆఫీసర్ రేగ కేశవరావు టీం ఆధ్వర్యంలో పరిశీలించారు. వచ్చే నెల ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు జరగనుండగా ప్రతీ పేపర్ 80 మార్కులకే ఉండనుంది. మరో 20 మార్కులను విద్యార్థుల ప్రావీణ్యత ఆధారంగా స్కూలు కేటాయించి అంతర్గత మార్కులతో పాఠశాల విద్యాశాఖ కలపాలి. ఇందుకుగాను ఫార్మేటివ్ అసెస్మెంట్ పేరిట ప్రతి విద్యార్థి చేసే ప్రాజెక్టు వర్క్ స్కూల్లో నిర్వహించే స్లిప్ టెస్ట్ ప్రకారం మార్కులు వేశారా లేదా అని పరిశీలించారు. ఫార్మేటివ్ టెస్టులో కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ హెూంవర్క్ స్లిప్ టెస్టులు, ప్రాజెక్ట్ వర్క్‌లకు బాగా కృషి చేశారని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖాతాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎండి జాఫర్ అలీ, మండల నోడల్ టీం సభ్యులు పాపారావు, కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులుగా తాడ్వాయి మండలంలోని మేడారానికి చెందిన మాధరి శ్రీకాంత్‌ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశానుసారం, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ ములుగు జిల్లా కేంద్రానికి వచ్చి మాధురి శ్రీకాంత్‌కు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఇందుకు మండల బిజెపి నాయకులు, యువకులు, మాధరి శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసిన ప్రతి ఒక్కరికి మాధరి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాదరి శ్రీకాంత్ మాట్లాడుతూ బీజేవైఎం సిద్ధాంతాలను పాటిస్తూ, నిత్యం ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ బీజేవైఎం నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మార్చి 8న ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభం

ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళలకు పరీక్షలు - గుండెపోటు మరణాల నియంత్రణకు 2 లక్షల మందికి సీపీఆర్ శిక్షణ

18 కోట్లతో రాష్ట్రంలోని 1200 ఆరోగ్య కేంద్రాలకు ఏఈడి యంత్రాలు - కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీ పర్యవేక్షించాలి

సీపీఆర్ శిక్షణ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, వడ్డీ లేని రుణాలపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-ములుగు

మహిళలు వ్యాధుల బారిన పడకుండావారికి ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభిస్తుందని, ప్రతీ మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సీఎస్ శాంతికుమారిలతో కలిసి ఆరోగ్య మహిళ, సీపీఆర్ శిక్షణ, కంటి వెలుగు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్‌తో కలసి పాల్గొన్నారు.మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాజేంద్రనగర్‌లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం వల్ల రాజశేఖర్ అనే వ్యక్తి ప్రాణాలు కాపాడటం జరిగిందని, కరోనా తరువాత కారణాలు తెలియకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నారని, ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు పెళ్లి వేడుకలో మరణించారని, సిపిఆర్ చేయడం వల్ల ఆకస్మికంగా గుండెపోటు వచ్చే వారిలో 50 శాతం మంది ప్రాణాలు కాపాడవచ్చని మంత్రి తెలిపారు.వైద్య శాఖ అంచనా ప్రకారం రాష్ట్రంలో సంవత్సరానికి 24 వేల మంది ఆకస్మిక గుండె పోటుతో చనిపోతున్నారని, వీరిలో సగం మందిని కాపాడే అవకాశం సిపిఆర్ ద్వారా లభిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి సిపిఆర్ శిక్షణ అందించాలని, హెల్త్ వర్కర్స్, స్వశక్తి మహిళా సంఘాలు,ఆర్టిసి సిబ్బంది, పోలీస్ సిబ్బంది, షాపింగ్ మాల్స్, అపార్ట్మెంట్ నిర్వాహకులు, టీచర్స్ మొదలగు వివిధ వర్గాల ప్రజలకు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో మార్చి 13 నుంచి సిపిఆర్ శిక్షణ ప్రారంభించాలని, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేయాలని మంత్రి తెలిపారు.జిల్లాలో సిపిఆర్ శిక్షణ అందించేందుకు ప్రతి జిల్లాకు 5 నుంచి 7 మాస్టర్ ట్రైయినర్లను అందుబాటులో ఉంచి ప్రతి రోజూ కనీసం 300 మందికి శిక్షణ అందించేలా కలెక్టర్‌లు పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1200 ఆరోగ్య కేంద్రాలలో ఏఈడీ యంత్రాలను 18కోట్లుఖర్చు చేసి ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 63.82 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 11.42 లక్షల మందికి రీడింగ్ కళ్ళద్దాల పంపిణీ, 8.02 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను అందించుటకు ఆర్డర్ చేశామన్నారు. జిల్లాలో ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను సకాలంలో పంపిణీ చేయాలని, కలెక్టర్‌లు ప్రతి రోజూ వీటిని పర్యవేక్షించాలని, ప్రతి రోజూ ప్రతి శిబిరానికి కనీసం 100 మంది వచ్చేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి తెలిపారు.

మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 ఆరోగ్య కేంద్రాలలో ముందస్తుగా ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో వీటిని మరింత విస్తరిస్తామని మంత్రి హరీష్ రావు తెలిపారు.ఆరోగ్య మహిళ క్రింద ప్రతి మంగళవారం 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీదవాఖానాలో మహిళల కోసం ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ క్లినిక్ లో మహిళలకు 8 ప్యాకేజీలో 57 రకాల పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో తెలంగాణ డయాగ్నిస్టిక్ అందుబాటులో ఉన్నాయని, ఏప్రిల్ చివరి నాటికి మరో 7 జిల్లాలో ఏర్పాటవుతాయని అప్పటి వరకు సమీప జిల్లాకు లింక్ చేశామని, శాంపిల్ ఇతర జిల్లా కేంద్రాలకు తరలించేందుకు అదనపు వాహనాలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. మహిళలలో ఉన్న పోషకాల లోపం నివారణ కోసం క్లినిక్‌లో డీ3, బీ12తో పాటు ఇతర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన మందులు ఉచితంగా అందిస్తామని అన్నారు. మహిళా క్లినిక్‌కు వచ్చే పేషెంట్ల వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని, వీటిని రిఫరల్ ఆసుపత్రికి లింక్ చేస్తామని, జిల్లా ఆసుపత్రిలో ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. మహిళా దినోత్సవంనాడు 2సంవత్సరాల పెండింగ్ వడ్డీలేని రుణం బకాయిలు 650 కోట్ల నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జిల్లా స్థాయి వేడుకలలో గ్రామీణ సంఘాలకు, మెప్మా సంఘాలకు చెక్ లు అందించాలని మంత్రి తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 174 గ్రామపంచాయతీలు ఉన్న అన్ని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల సమన్వయం, మండల ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. రీడింగ్ అద్దాలు పాయింట్ అద్దాలు పంపిణీలో ఎలాంటి జాప్యం చేయడం లేదని వివరించారు. ప్రతిరోజు కంటి వెలుగు కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సిపిఆర్ శిక్షణ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, వడ్డీ లేని రుణాలపై మంత్రి, సి.ఎస్. ఆదేశాల ప్రకారం జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో సమావేశంలో సూచించిన విధంగా పకడ్బందీగా కార్యక్రమాలు అమలు చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఓఎస్‌డి అశోక్ కుమార్, డీఎఫ్ఓ కిష్ట గౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, డిఆర్ఓ కే.రమాదేవి, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, జిల్లా ఉద్యాన వన శాఖాధికారి బివి రమణ, ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ పి.జగదీశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ బాలకృష్ణ, ఏపిడి వెంకట్ నారాయణ, హెచ్ ఈ సారంగపాణి, డీడియం ప్రవీణ్ కుమార్, ఎస్‌ఐడిసిఆర్పి కమలాకర్, నెట్వర్క్ ఇంజనీర్ ఫిరోజ్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తొలగించండి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణం గిర్నిగడ్డ ప్రాంతంలోని మెడికల్ కళాశాలకు కేటాయించిన స్థలంలో డంపింగ్ యార్డ్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనిభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు అన్నారు. ప్రజల నివాసానికి సమీపంలో మున్సిపల్ సిబ్బంది పోస్తున్న చెత్తను తొలగించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రజితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పట్టణ సమీపంలో మెడికల్ కళాశాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో మున్సిపల్ సిబ్బంది పట్టణంలో సేకరించిన చెత్తను అక్కడే పారవేయడంతో పాటు ఆయా ఫంక్షన్ హాల్‌లోని చెత్తను అక్కడే పడవేస్తున్నారన్నారు. దీనిని తగలబెడుతుండగా అట్టి పొగ ద్వారా ప్రాంతంలోని ప్రజలకు ఇబ్బందులు కలిగి అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే అక్కడ జంపింగ్ యార్డ్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మరేడి వినోద్, వలబోజు కళ్యాణ్, కోయాల్కర్ సాయి,వాళ్ళలా భాను, బాషపాక విష్ణు, పంగ రాజేశ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన్‌ల నిర్మాణం వేగవంతం చెయ్యాలి

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలో అంబేడ్కర్ భవన్ నిర్మాణ స్థలములు అక్రమనకు గురికాకుండా చర్యలు తీసుకునే భాగంలో వెంటనే ప్రహరీ గోడలు నిర్మించడానికి అంచన వ్యయం ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లును ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఎంఆర్పిఎస్, దళిత సంఘాలు నెమలి నరసయ్య ఆధ్వర్యంలో శనివారం కలిసి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవిందరావుపేట మండల కేంద్ర అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ భవన్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం మంజూరు చేసి సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు రాక చేయాల్సిన భవనములకు పనులు ప్రారంభించలేదని, ప్రభుత్వ స్థలాలను అంబేద్కర్ భవనములకు కేటాయించి స్థలాలు ఖాళీగా ఉండటం మూలంగా ఆ స్థలములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాటిని అక్రమంగా కబ్జా చేస్తున్నారని, ఈ విషయాన్ని ఇప్పటికే ఈ జిల్లాలో తహసిల్దార్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. వెంటనే ప్రహరీ గోడల నిర్మాణంతో పాటు ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ అంబేద్కర్ భవన్ నిర్మాణం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కేంద్రాన్ని కలెక్టరేట్ క్యాంపస్ వేదికగా చేసుకుని ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు చుంచు రవి మాదిగ, మహాజన సోషలిస్టు ములుగు టౌన్ అధ్యక్షులు మరాటీ రవీందర్, మాదిగ ములుగునాయకులు పలువాల రాజకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన అల్లం శ్రీశాంత్ (7) శనివారం గ్రామ సమీపంలో ఉన్న కుంటలో ఈతకు వెళ్లి మృతి చెందడం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం శ్రీశాంత్ ఉదయం ఇంటి నుండి స్కూల్ బ్యాగ్‌తో పాఠశాలకు వచ్చి పాఠశాల ప్రారంభానికి ముందే కొందరు స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని ఒక కుంటలో ఈతకు వెళ్లినట్లు తెలిపారు. హాజరు సమయంలో విద్యార్థి కనిపించకపోవడంతో బ్యాగు మాత్రమే ఉండడంతో సందేహం వచ్చిన ప్రధానోపాధ్యాయుడు కొందరు విద్యార్థులను శ్రీశాంత్ ఇంటికి పంపి ఎంక్వయిరీ చేయించారు. అయిన ఫలితం లేకపోయింది. మరికొంత సేపటికి శ్రీశాంత్ మృతి వార్త పాఠశాలకు అందినట్లు తెలుపుతున్నారు. తోటి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన శ్రీశాంత్ అనుకోకుండా లోతైన ప్రదేశానికి వెళ్లడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. పక్కనే ఉన్న అతని స్నేహితులు అరుపులు కేకలు వేస్తూ ఇంటికి చేరుకొని సమీపం వారికి తెలిపిన వారు అక్కడికి చేరుకొని శ్రీశాంత్‌ను వెతికి బయటకు తీసేటప్పుడుకే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీకాంత్ తల్లిదండ్రులు స్వామి స్వాతిలు శ్రీశాంత్ మృత దేహాన్ని పాఠశాలకు తీసుకువచ్చి తమ కొడుకు మృతికి ఉపాధ్యాయులే కారణమని ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టాలంటూ పాఠశాల ముందు బాలుని మృత దేహాన్ని ఉంచి ధర్నా నిర్వహించారు. స్వామి కుటుంబంలో ఇతని పెద్ద కుమారుడు ఇదే పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుండగా శ్రీశాంత్ రెండవ తరగతి చదువుతున్నారు. ఇలాంటి పరిస్థితి మరి ఎవరికి రావద్దని ముందు జాగ్రత్త ఉంటే ఇలా జరిగేది కాదని ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. గత సంవత్సరం ఈ సమయానికి పోలీసులు, పంచాయతీ అధికారులు కుంటల వద్ద చెరువుల వద్ద కాలువల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తూ చర్యలు చేపట్టేవారని ఈసారి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమనీ అంటున్నారు. ఇప్పటికైనా కాలువలు చెరువులు కుంటల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి చర్యలను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ఘనంగా రాంరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-బయ్యారం

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు రాండ్డి వెంకట్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచిన రైతు బాంధవుడు రాంరెడ్డి వెంకట్ రెడ్డిఅని, ఆయన 5 పర్యాయాలు మంత్రిగా ప్రజలకు చేరువ అయ్యారని కాంగ్రెస్ కార్యకర్తలు అంటే ఆయనకు ప్రాణం అని అయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ లక్ష్మి, నాయకులు గుగులోత్ రామకోటి, సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు, తిరుమల సుధాకర్ రెడ్డి, వట్టం రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే...

పోలీసుల విచారణలో బహిర్గతం

నవతెలంగాణ-వెంకటాపురం

ఇన్సూరెన్స్ సొమ్ములకోసేమే లారీని తగులపెట్టమని పోలీసుల విచారణలో బహిర్గతమైనట్లు శనివారం పోలీసులు వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని అంకన్నగూడెం సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఇసుక లోడింగ్ కోసం వచ్చిన టీఎస్ 29 టి 9944 అనే నెంబర్ గల లారీ సోమవారం రాత్రి కాలిపోయింది. లారీ డ్రైవర్, క్లీనర్‌లను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులకు ఇన్సూరెన్స్ సొమ్ముల కోసం లారీని తగుల పెట్టినట్లు ఒప్పుకున్నారు. 2019లో లారీని కొనుగోలు చేశారు. లక్డౌన్ కారణంగా ఫైనాన్స్ కిస్తీ లుకట్టడం ఇబ్బంది అయింది. 3 నెలలుగా లారీ కిస్తీ కట్టక పోవడంతో వడ్డీ వ్యాపారులనుంచి ఒత్తిడి మొదలైంది. లారీకి ప్రమాదం జరిగితే వచ్చే ఇన్సూరెన్ సొమ్ములతో కిస్తీలు చెల్లిచుకొచ్చు అనుకున్నారు.ఇసుక లోడింక్ కోసం వచ్చి అంకన్నగూడెం అటవీ ప్రాంతం సమీపంలో లారీ ఉంచారు.అర్ధరాత్రి సమయంలో లారీని డీజిల్ పోసి తగుల పెట్టారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కాబట్టి లారీని మావోయిస్టులు తగుల బెట్టినట్లు అందరూ అనుకుంటారని అనుకున్నారు.కానీ పోలీసుల విచారణలో కుట్ర బైట పడిందని పోలీసులు వివరించారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.



స్త్రీలపై అత్యాచార సంస్కృతి ఆందోళన కలిగిస్తోంది

ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క



నవతెలంగాణ-ములుగు

దేవతలా కొలువ వలసిన స్త్రీ మూర్తి పై అత్యాచార సంస్కృతి ఆందోళన కలిగిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క అన్నారు.ములుగు లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో వర్డ్ మహిళా మహా సభ సానుభూతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పుతూనే ఉన్నారన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళలు రాణిస్తున్నారన్నారు. అనంతరం అనాథ పిల్లలకు సీతక్క బట్టలు పంపిణీ చేసి అనాధ పిల్లలకు 5వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారు మా బాధలు పట్టించుకోండి

పట్టా కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలి - దామెర అబ్రహం లింకన్

నవతెలంగాణ-జనగామ



ఇందిరమ్మ మూడో విడత పట్టాదారుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పట్టించుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ సహాయ కార్యదర్శి దామెర అబ్రహం లింకన్ కోరారు. స్థానిక బాణాపురం చిట్యాల ఐలమ్మ నగర్ డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల స్థలాల లబ్ధిదారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను శనివారం అబ్రహం లింకన్ ప్రారంభించి మాట్లాడారు. సర్వేపేరుతో కాలయాపన చేస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012-13 సంవత్సరంలో మూడో విడత ఇందిరమ్మ పథకం ద్వారా పట్టాలిచ్చి స్థలాలు చూపించడం మరిచారని, నేటి తెలంగాణ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వాళ్లకు 6 నెలల్లోడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయలేదన్నారు.లబ్ధిదారుల లిస్టు ఎంపిక చేసినప్పటికీ అధికారులు మరోసారి సర్వే చేయడం లబ్ధిదారులను మోసం చేయడమే అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాదారుల లబ్ధిదారులకు మోసం కలిగితే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్లు స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ అధ్యక్షులు కళ్యాణం లింగం, నాయకులు నిర్మల రాజ రత్నం, ఎర్ర రజిత, ముసిపట్ల జయ, వలబోజు కళ్యాణ్, తిమోతి, తిప్పారపు తులసి, సింగార ఉపేంద్ర, కర్రే యాదమ్మ తాచూరి భాగ్యలక్ష్మి, చిలుక సునీత, పసుల ఎండి అలీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని తొలి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని ఇప్పగూడెం, అక్కపల్లి గూడెం గ్రామాల్లో ఈజీఎస్ నిధులు కోటి 60లక్షలు సీసీ రోడ్లు, నూతన జీపీభవనం, ఎంపీ ల్యాడ్స్ రూ. 10లక్షల యాదవ కమ్యూనిటి భవన నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సర్పంచ్ కదుదుల జ్యోతి నర్సిరెడ్డి, జక్కుల పర్శరాములు అధ్యక్షతన జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రం వచ్చింది.. కేసీఆర్ వచ్చిండు... గ్రామాలు మెరుగు పడ్డాయని అన్నారు. అక్కపల్లి గూడెం ప్రత్యేక జీపీ ఏర్పడ్డాక 20లక్షలతో జీపీ భవనం, రూ. 120 లక్షలసీసీ రోడ్ల నిర్మాణం, రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని 12769 ఏకకాలంలో గ్రామాలను అభివృద్ధిపై, కేసీఆర్ సంకల్పంతో తెలంగాణ సుభిక్షంగా ఉందని, అపరభగీరథుని వలే, ప్రజలు గోదావరి నీళ్లతో తెల్లారి లేస్తే ప్రతీ అవసరానికి వాడుకుంటున్నారని అన్నారు. ఘనపురం అర్ఎస్ ప్రధాన కాలువకు రాగానే నీళ్ళు అందిస్తామని, ప్రస్తుతం రూపాయిలో 40శాతం వస్తున్నాయని అన్నారు. అక్కపల్లి గూడెంలో ప్రజల సౌకర్యార్థం కెనాల్ పై బ్రిడ్జి ఏర్పాటుకు తప్పకుండా పనిచేస్తామని, అక్కున చేర్చుకున్న ఊరుగా కంటికి రెప్పలా చూసుకుంటానని భరోసా ఇచ్చారు.

పల్లెప్రగతితో దేశంలోని 29 రాష్ట్రాలలో ఎక్కడా లేనివిధంగా మౌళిక సదుపాయాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.చివరికి డబల్ ఇండ్లు సరిగ్గా కడుతలేరని, సీఎం కేసీఆర్ గతేడాది మార్చి, మొత్తంగా 75 గజాల స్థలం గలవారికి 5వేల ఇండ్ల నిర్మాణానికి అవకాశం ఉందన్నారు. తాను పోటీ చేసిన ప్రతీ సారి అక్కపల్లిగూడెం అక్కున చేర్చుకుని భారీ మెజార్టీ అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట వెంకన్న, ఎన్నకూస రాం నర్సయ్య, నెలమంచ అజయ్ రెడ్డి, గ్రామ శాఖా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యారర మేష్, పీఆర్ ఏఈ రామక్రిష్ణ, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, అవినాష్, యూత్ నాయకులు బొంకూరి దయాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కుత్బోద్దిన్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం మదనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన కుత్బోద్దిన్ కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ పరామర్శించారు. స్థానిక ఎంపీటీసీ పోరీక విజయ్ రామ్ నాయక్, సర్పంచ్ రామ్ కుమార్, ములుగు నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జి కొగిల మహేష్,మండల యూత్ అధ్యక్షుడు బైకానీ సాగర్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి తక్షణం ప్రభుత్వ సాయం అందించాలని కోరారు. పార్టీ తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని, కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి గ్రామ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సంగ్రామ యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మాదిగల రెండవ సంగ్రామ యాత్రను జయప్రదం చేయాలని ఎంఎస్‌పి ములుగు జిల్లా కోఆర్డినేటర్ ఇరుగుపైడి పిలుపు నిచ్చారు.శనివారం మండలంలోని పసర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కార్యాలయంలో అత్యవసర సమావేశం ఎంఎస్‌పీ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరుగుపైడి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.చత్తీస్‌గడ్‌లోని భూపాలపట్నంలో మాదిగల రెండవ సంగ్రామ పాద యాత్ర మొదలవుతుందనీ, ఈ పాదయాత్ర 163వ జాతీయ రహదారి భూపాలపట్నం నుండి హైదరాబాద్, ఉప్పల్ వరకు జరుగుతుందనీ రెండవ సంగ్రామ పాదయాత్ర ఇంచార్జా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జరుగబోతుందన్నారు. ఈ పాదయాత్రను ములుగు జిల్లాలోకి విజయవంతం చేయడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మేధావులు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు నెమలి నరసయ్య, ఎంఎస్‌పి జిల్లా నాయకులు వావిలాల స్వామి ఎంఎస్‌పి జిల్లా నాయకులు మడిపెల్లి శ్యామ్ బాబు జిల్లా నాయకులు సాంబాశివరావు ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్లు చైతన్య, బలరాం, నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ,ఎంపెల్లి మల్లేష్ మాదిగ, ములుగు టౌన్ ఇంచార్జ్ మరాఠి రవి మాదిగ,మండల నాయకులు తోకల రాంబాబు, మడిపెల్లి వెంకటేష్, సాంబయ్య, నీలాల మల్లేష్ ఇరుగు ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రాథమిక పాఠశాల పడమటి కేశవపూర్‌లో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సతీష్ హాజరయ్యారు. సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడే తత్వం అలవర్చుకోని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని చదువు చెప్పిన పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం కరుణాకర్, శ్రీదేవి, నీలిమ, అతిథులు గొట్టె కనకయ్య, శేకరయ్య పాల్గొన్నారు.


అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రమణారెడ్డి ఎంపీపీ బాగుండ్ల నాగజ్యోతి కృష్ణం రాజులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ల్యాబ్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారిని గౌసియా, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీలు నల్లగొని పుష్ప భాగ్యలక్ష్మి గౌడ్, అల్వాల రాధా ఎల్లయ్య, ఎస్ఎంఎసి చైర్మన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు అవకాశాలు పెరగాలి : ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తరతరాలుగా సమాజంలో మహిళల పట్ల అణచివేత ధోరణి ఉందని, దశాబ్దం కాలంగా ఆ పరిస్థితుల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని, మహిళలకు మరింతగా అవకాశాలు పెరగాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల సహకారంతో తాను 2001 నుండి 2006 వరకు ఓబుల్ కేశ్వాపూర్ సర్పంచ్‌గా, 2013 నుండి 2019 వరకు జనగామ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ప్రజలకు సేవలందించానని చెప్పారు.

మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆశిస్సులతో ప్రస్తుతం జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం ప్రతి పక్ష పార్టీకి చెందిన కార్యకర్తగా పోరాటం చేస్తూనే ఉన్నానని చెప్పారు. ప్రజలకు మరింతగా సేవ చేసేందుకు భవిష్యత్తులో అంది వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటానని వివరించారు.

అన్నిరకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండాలి : ఆర్డీవో రమేష్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ రమేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులకు సూచించారు. పలు ప్రాంతాల్లో కుక్కలు, కోతులు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న తరుణంలో శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆర్డీఓ రమేష్ సందర్శించారు. పలురకాల వ్యాక్సిన్ల స్టాక్ పై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో అందించే వైద్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. యాంటీ రేబిస్, యాంటీస్నేక్ వీనం, హెమినోడోస్ వ్యాక్సిన్లు, ఇతర మందులు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు ఆర్డీవోకు వివరించారు. ఈసందర్భంగా ఆర్డీవోరమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ రేబిస్ ఇతర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంటాయని,కుక్కలు కరిచినా, కోతులు రక్కినా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా వ్యాక్సిన్లు వేసుకోవాలని కోరారు. కుక్కలను నియంత్రించేందుకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. కుక్క, కోతి కాటుకు గురైన వారిని వైద్యులు పరీక్షించి, కరిచిన కుక్క, కోతి రకం, శరీరానికి అయిన గాట్లు, గాయాన్ని బట్టి రేబిస్ వ్యాధి రాకుండా టీకా వేస్తారని తెలిపారు. ఇందులో 3-7-14-28-90 రోజుల కోర్సు వాడాల్సి వస్తుందన్నారు. కుక్కల బెడదపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వాటి నియంత్రణకు సత్వర చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.ఎస్ ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ మీరాజ్, డాక్టర్ జ్వలిత, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ, ఫైలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

ఎన్టిడి వరల్డ్ హెల్త్, వరంగల్ జోన్ జోనల్ కో-ఆర్డినేటర్ శిరీష పటేల్

నవతెలంగాణ-ములుగు



జిల్లాలో లెప్రసీ, ఫైలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎన్టిడి వరల్డ్ హెల్త్, వరంగల్ జోన్ జోనల్ కోఆర్డినేటర్ శిరీష పటేల్ తెలిపారు.జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నెగ్లెక్టెడ్ ట్రాపికల్ వ్యాధుల పై డాక్టర్ అప్పయ్య అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్టిడి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరంగల్ జోన్, జోనల్ కోఆర్డినేటర్ శిరీష పటేల్ హాజరై నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ పై డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, మానిటరింగ్ ఆఫీసర్స్‌తో చర్చించారు. ఇందులో భాగంగా లెప్రసీ, ఫైలేరియా,డెంగ్యూ వ్యాధుల గుర్తి వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వాటికి సంబంధించిన చికిత్సలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వీటిపైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని వ్యాధి నిర్ధారణ, చికిత్సలను పటిష్టంగా అమలుపరచాలన్నారు.దీనికి సంబంధించి ఈ వ్యాధుల గురించి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో వ్యాధి సంభవాల గురించి ప్రత్యేక నిఘా ఏర్పరచాలని, వ్యాధులలో నిర్లక్ష్యానికి గురైనటు వంటి ఫైలేరియా డెంగ్యూ మొదలగు వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దానికి సంబంధించిన ఉన్నతమైన సేవలు అందించాలని, దానికి సంబంధించి సాంకేతిక సపోర్టు ఇవ్వాలని, డాక్టర్ శిరీష పటేల్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో లెప్రసీ, ఫైలేరియా, డెంగు వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సలకు సంబంధించి పటిష్టంగా అమలుపరుస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ వ్యాధులపై సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా డాక్టర్ శిరీష పటేల్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్స్ సిహెచ్ఓ దుర్గారావు, డిపిఎంఓసాంబయ్య, డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ సంపత్ రావు, హెచ్ఈ సంపత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం రాంనగర్ రోడ్డును పూర్తి చేయాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని కమలాపురం ఏటూరు నాగారం మండలం రాంనగర్ మధ్యలో నిర్మిస్తున్న బీటీ రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గుగ్గిళ్ల సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. కమలాపురం నుండి రాంనగర్ వరకు నిర్మిస్తున్న రోడ్డును కాంట్రాక్టర్ పూర్తి నాసిరకంగా నిర్మిస్తున్నాడని రెండు సంవత్సరాలుగా రోడ్డు పనులు చేస్తూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో 6 కోట్ల రూపాయలతో 2021లో టెండర్ దక్కించుకున్న గుత్తేదారు పనులు మొదలు పెట్టి మధ్యలోనే ఆపివేశారని తెలిపారు. గోదావరి తీర ప్రాంత రైతులు కమలాపురం రాంనగర్ గ్రామాలకు చెందిన ప్రజలు రోడ్డు పనులు పూర్తైయితే తమకు ప్రయాణం అనుకూలంగా ఉంటుందని సంతోషిస్తే గుత్తేదారు రోడ్డును నాసిరకంగా నిర్మిస్తే దుమ్మురేపోసి వెళ్లినాడని దీంతో మిర్చీ రైతుల పొలాలపై దుమ్ము పేరుకుపోయి పంట నష్టపోతున్నారని ఆరోపించారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు నాసిరకంగా నిర్మిస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకొని పనులు నాణ్యతగా చేయించాలని సురేష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లంజపెల్లి ఆదినారాయణ, లవయ్య, వినోద్, సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యం : గరికపాటి

నవతెలంగాణ-ములుగు



తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీ బీజేపి అని బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహన్‌రావు తెలిపారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ రాజ్యసభ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు పాల్గొని మాట్లాడారు. శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశాలను ములుగు నియోజకవర్గంలో విజయవంతం చేసినటువంటి ప్రతి కార్యకర్తకి, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ శక్తి కేంద్ర సమావేశాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో బీజేపీ పరిష్కారంచేస్తామని భరోసా కల్పించడం ద్వారా ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించామని అన్నారు. ఈ సమావేశాలకి ప్రజలయొక్క స్పందన చూస్తుంటే కేసిఆర్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో వున్నారని,రాబోయే రోజుల్లో ప్రజలు బీజేపీ పార్టీని ఆశీర్వదిస్తారని, బిఆర్ఎస్‌పార్టీకి భారతీయ జనతాపార్టీనే ప్రత్యామ్నాయంఅని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఈ నెల 13న ములుగు నియోజక వర్గంలో బూత్ కమిటీ సభ్యులు యొక్క బూత్ సమ్మేళన సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ఏవిధం ప్రజలల్లోకి తీసుకెళ్లాలని బూత్ కమిటీ సభ్యులకి అతిధులు మార్గ నిర్దేశ్యం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్, యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్, గిరిజనమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణయ్య, పాలసీ అండ్ రిచర్స్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, భూక్యజవహర్‌లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గాజులకృష్ణ,నగరపు రమేష్, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, సీనియర్ నాయకులు సూరపనేని వెంకట సురేష్, పోరిక ఉత్తమ్ కుమార్,జిల్లా పదాధికారులు శిలమంతుల రవీంద్రచారి,శివగాని స్వప్న, ఓంరా, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, చల్లూరి మహేందర్, చింతలపూడి చిన్న కొండారెడ్డి, జీనుకల క్రిష్టాకర్ రావు, కొత్త సురేందర్,కావిరి అర్జున్, రాయింకంటి పరమేశ్వర్, మహ్మద్ పాషా, చందా మహేష్, మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్,మద్దినేని తేజరాజ్, మల్లెల రాంబాబు, గండేపెల్లి సత్యం, కావిరి సంతోష్, వెంకన్న, మురళి, కోయిల కవిరాజ్, బైకని మహేందర్, ఒజ్జల కిరణ్, గాదంకుమార్,సుమన్‌రావు,రమేష్, హరీష్ రెడ్డి, గాలి వేణు, జీడి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు చక్కగా విద్యను బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా నవ్య, ప్రధానోపాధ్యాయుడిగా పొడిశెట్టి మణి వ్యవహరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెహమాన్ మాట్లాడుతూ సమాజంలో కేవలం చదువుతూనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం పట్టుదలతో చదువుకోవాలన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రమేష్, భాస్కర్, అబ్దుల్ వహీద్ పాషా, అమర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ములుగు



రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన సభావతి హన్సీ కుటుంబానికి బిజెపి అండగా నిలిచింది. శనివారం ఇంచెన్ చెరువుపల్లి గ్రామంలో హన్సీ కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం,మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్‌లు పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి రూ.2500 నగదుతో పాటు 25 కేజీల బియ్యం అందించారు. హన్సీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు బిజెపి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భీముడు ,రాజు, జగన్ ,దుర్గ, భూక్య నరసింహ, బొట్ల రవి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ...

నవతెలంగాణ-జనగామ డెస్క్



పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పాఠశాల పూర్వ విద్యార్థి నల్లగొండ జిల్లా మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ నరసయ్య వారికళ్లెం నివాసి భార్య మంగతాయారు జ్ఞాపకార్థం 12,500రూపాయల స్టడీమెటీరియల్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఇష్టపడి కష్టంతో విద్యనభ్యసించాలని ఉన్నత శిఖరాలను అనుభవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే డి.గోపాల్, ఉపాధ్యాయులు పరుషరాములు, శ్రీనివాసరావు, పద్మజ, రాములు, కిష్టయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళాలు...



లింగాలఘనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మల్లన్న గుడి నిర్మాణ నిమిత్తం 5,116 రూపాయలు బీఆర్ఎస్ మండల నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు శనివారం విరాళంగా కుల పెద్దలకు ఇవ్వడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసు 5,116 రూపాయలు, వడిచర్ల కొత్తపెల్లి ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి 5,116 రూపాయలు మల్లన్న గుడి నిర్మాణం నిమిత్తము విరాళాలను ఉత్సవ కమిటీకి అందజేశారు. వారి కుటుంబాలకు ఆ మల్లికార్జున స్వామి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మల్లన్న స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులందరూ కోరుకుంటున్నారు.

దేవస్థాన చైర్మన్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



లింగాలఘనపురం మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన చైర్మన్ తీగల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయ కులు బొల్లంపల్లి నాగేందర్ ఆధ్వర్యంలో శనివారం కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని రాజు, ఎంపీటీసీ సిద్దు, ముతినేని ఉపేందర్, బొల్లంపల్లి మహేందర్, కోతి రాజు, కొత్తకొండ గంగాధర్, చింతల వెంకన్న, రామచందర్ యాదవ్, బూడిద ఉప్పలయ్య,ఉప సర్పంచ్ మహేష్, జీడికల్ మాజీ సర్పంచ్ మల్లయ్య శివ తదితరులున్నారు.

ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు...



లింగాలఘనపురం మండలంలోని కుందారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గీతా ప్రసాదరావు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృత దేహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ గీత ప్రసాద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్ల బాబు,కుందారం గ్రామ శాఖ అధ్యక్షులు అబ్బ సాయిలు, సర్పంచ్ షాడ సుగుణ, మైస రాములు, నేలపోగుల ఎంపిటిసి గుగ్గిళ్ళ నర్సయ్య కుందారం ఎంపీటీసీ మండపురం రజిత ఉపేందర్, లింగాలఘనపురం సర్పంచ్ సాదం విజయ్ మనోహర్, దారం అశోక్, దారం నవీన్ పాల్గొన్నారు.



లింగాలఘనపురం మండలంలోని వనపర్తి గ్రామ ఎస్సీ కాలనీ రేణుక ఎల్లమ్మ పండగ సందర్భంగా కొమురవెల్లి మల్లన్న దేవస్థాన మాజీ చైర్మన్ చేవెల్లి సంపత్ 10,016 రూపాయలు విరాళంగా శనివారం కుల పెద్దలకు అందజేశారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోనే గ్రామం అభివృద్ధి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహాయ సహకారాల తోనే హౌస్ బుజుర్గ్ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ రబియాబి హుస్సేన్ అన్నారు. శనివారం హౌస్ బుజుర్గ్ గ్రామంలో రూ.25 లక్షల ఈజీఎస్ నిధులతో సీసీరోడ్ల పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం,వాడ వాడలా సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంవంటి పలు అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మార్క రజనీకర్, బాలకష్ణ, శంకర్, యాకూబ్, నవీన్, బొబ్బిలి షాదుల్లా, సలీం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.







టీజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వంకుడొతు వీరన్న

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నూతన కమిటీని మిర్యాలగూడ ముడావత్ బిక్షానాయక్‌నగర్‌లో జరిగిన మూడవమహాసభలో ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనసంఘం కార్యదర్శి వంకుడొతు వీరన్న రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ఆఫీస్ బేరర్‌గా, అలాగే గిరిజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు పల్లకొండ శ్రీకాంత్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన హక్కులు, సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరం తరం పోరాటం చేస్తామన్నారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి లకు ధన్యవాదాలు తెలిపారు.

గడపగడపకు కార్పొరేటర్

నవతెలంగాణ-మట్టెవాడ

గడపగడపకు కార్పొరేటర్ కార్యక్రమాన్ని సంతోష్‌మాత కాలనీలో ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రారంభోత్సవ కార్యక్రమానికి కార్యకర్తలు అందరూ నేడు రావలసిందిగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పననవీన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 28వ డివిజన్ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా గడపగడపకు కార్పొరేటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్లో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

14 నుండి సైలాని బాబా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-దామెర



దామెర మండలం ఓగులాపూర్‌లో గల హజ్రత్ సైలనిబాబా దర్గాఉర్సు ఉత్స వాలు ఈనెల 12, 13, 14 తేదీల్లో జరుగుతాయని పీఠాధిపతి అబ్దుల్ హమీద్ పత్రికా సమావేశంలో తెలిపారు. భారీఎత్తున జరిగే ఉర్సుఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు.పరకాల ఆర్డీఓ రాము ఉత్సవాల గురించి అన్ని ప్రభుత్వ శాఖల నుండి సమీక్ష సమావేశా న్ని నిర్వహించారు. పోలీస్ శాఖ నుండి ఏసీపీ శివరామయ్య మాట్లాడుతూ 163 నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నందున వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటున్నదని భారీ ఎత్తున పోలీస్ బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు .వైద్యం ,విద్యుత్ ,సానిటేషన్ మొదలైన పనులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాము, ఏసీపీ శివరామయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎమ్మార్వో రియాజుద్దీన్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, కొమ్మాలు. నైముద్దీన్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మత్స్య సొసైటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన గండి రాజమౌళిని కొప్పుల గ్రామ కోఆప్షన్ సభ్యులు వైనాల రాజేందర్ శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి కొప్పుల గ్రామానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. చైర్మన్గా రాజమౌళి ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ కులస్తులకు పేరు పేరునా కతజ్ఞతలు తెలియజేశారు.

ఎఫ్ఎల్ఎన్ నిర్వహణపై జిల్లా పరిశీలకుల సందర్శన

నవతెలంగాణ-పర్వతగిరి



పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, ఎఫ్ ఎల్ ఎన్ నిర్వహణ పై శనివారం జిల్లా పరిశీలకులు స్థానిక ఉన్నత, ప్రాథమిక పాఠశాల కొంకపాక పాఠశాలలను జిల్లా పరిశీలకులు సెక్టోరియల్ కోఆర్డినేటర్ సుభాష్, కొమురయ్య, ఆనంద మోహన్,బి.కుమారస్వామి, పి. ప్రసాద్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులను రాబోయే పరీక్షలకు సన్నద్ధులను చేయడానికి నిర్వహించే ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు, వెనుక బడిన పిల్లలు ప్రత్యేక తరగతులను వారు పరిశీలించారు.అలాగే తల్లిదండ్రుల సమావేశ నిర్వహణ, విద్యార్థులకు అందించే స్నాక్స్ తదితర అంశాల మీద, వివిధ రికార్డులు పరిశీలన చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల నిర్వహణలో బాగంగా టిఎల్ఎం తయారీ, పాఠ్య పథకాలకు అనుగుణంగా పాఠ్యాంశాల బోధన, విద్యార్థులకు చదవడం, రాయడం నందు నైపుణ్యాల పెంపు మొదలగు అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పరిశీలకులు పూర్తి సంతప్తి వ్యక్తం చేయడంతో పాటు ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ ప్రసాద్ రావు, మంగు శ్రీనివాస్ లను మరియు ఉపాధ్యాయ బందాన్ని వారు అభినందించారు. అదేవిధంగా పదవతరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి చర్చలో పాల్గొని వారికి రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించడానికి కావలసిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరులకు మండల నోడల్ అధికారి లింగారెడ్డి తెలిపారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-నల్లబెల్లి



వరంగల్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఆదేశాల మేరకు మండలంలోని నందిగామ, రేలకుంట జంట గ్రామాలలో పోలీస్, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై శనివారం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నందిగామ గ్రామానికి చెందిన దివ్య, మధుకర్, బాలు అను ముగ్గురు వ్యక్తుల వద్ద 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 500 లీ. బెల్లం పానకను ధ్వంసం చేసి ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అదే గ్రామానికి చెందిన భూక్య నరేష్, పోరిక రాంబాబు గతంలో పలు ఎక్సైంజ్ కేసులో పట్టుబడినప్పుడు మండల తహసిల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని వీరు మరల గుడుంబా కాచిన నేరానికి పాల్పడడంతో మరల తాసిల్దార్ ఎదుట హాజరు పరచగా ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున జరిమానా విధించారు. అట్టి వ్యక్తులు జరిమానా రూపంలో రూ.2 లక్షలను ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనిన, రవాణా చేసిన, నాటుసారాతయారీకి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక రవాణా చేసిన, నిలువ చేసిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సూర్యప్రకాష్, ఎక్సైజ్ నర్సంపేట సీఐ ఎస్ రాజసమ్మయ్య, ఎస్.రాజేశ్వరి, నల్లబెల్లి ఎస్సై సురేష్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ సదానందం, డిటిఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చింతగట్టులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు జెడ్పీహెచ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అలాగే విద్యార్థులచే తయారు చేయబడిన సైన్స్ ప్రయోగాలను ప్రదర్శనగా ఉంచి పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వాసంతితోపాటు చింతగట్టు విడిసి చైర్మన్ మల్లేశం హాజరై ప్రదర్శనను తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో సైన్సు ఉపాధ్యాయుడు బి.రాజేందర్ చే ప్రదర్శింపబడిన సైన్స్ లో కొన్ని ప్రయోగాలు మూఢనమ్మకాలు తొలగించే విధంగా ఉన్నాయని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పదవతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, స్కేల్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, విమల బాయి, భాస్కర్, శిరీష సాంబమూర్తి పాల్గొన్నారు.



సర్కారుపై సర్పంచ్‌ల కన్నెర్ర ..!



భారం మోయలేక పోతున్నాం...మహా ప్రభో.. - యేడాదిగా నిధుల కోసం ఎదురు చూపు

అప్పల ఊబిలో సర్పంచ్‌ల విలవిల - అభివృద్ధి మాటున జేబులకు చిల్లులు..

నవతెలంగాణ-నర్సంపేట

మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించాలనే ప్రభుత్వ లక్ష్యాలు సర్పంచ్‌లకు గుదిబండలా మారింది..'స్వచ్ భారత్..స్వచ్ తెలంగాణ' నినాదాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని సర్కార్ ఆదేశాలు సర్పంచ్‌లకు సవాల్ నిలిచింది..ఆదాయం సారెడు..ఆచరణ మూరెడు అన్నట్లుగా గ్రామ పంచాయతీల దుస్థితి నెలకొన్నది. నెలసరి నిర్వహణ భారం తడిసి మోపడై..చేపట్టిన అభివృద్ధి పనులకు యేండ్ల తరబడి బిల్లులు కొరవడి అప్పుల ఊబిలో చిక్కుకొని విలవిల ఆడుతుమన్నామని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను 11 నెలలుగా విడుదల చేయడం లేదు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఇవ్వాల్సిన టీఎఫ్‌సీ నిధులను ఐదు నెలలుగా విడుదల చేయలేదు. ఇలా అయితే పంచాయతీ నిర్వహణ ఎలా సాధ్యపడుతుందని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు..కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేస్తామని పీఎఫ్ఎంఎస్ ద్వారా డిజిటల్ కీ సిస్టమ్ తీసుకొచ్చింది. ఈమేరకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు 'కీ'లను అధికారులు అందజేశారు.రెండు నెలల క్రితం 15వ ఆర్థిక సంఘం నిధుల పేరిట వరంగల్ జిల్లాల్లోని 323 గ్రామ పంచాయతీలకు రూ.13.82 కోట్ల పైచిలుకు విడుదల చేశారు. ఇందులో ఐన్‌టైడ్ నిధుల కింద రూ.8.29కోట్లు, టైడ్ నిధులు 5.53 కోట్ల పైచిలుకు కింద పేర్కొన్నారు. ఇక నిధులకు కొదువ లేదని సర్పంచ్‌లు భావించారు. ఇంతలోనే వచ్చిన అరకొర నిధులను వివిధ బిల్లులు, బకాయిలు, వేతనాల చెల్లింపుల పేరిట లాక్కున్నారని సర్పంచ్‌లు కన్నెర్ర జేశారు.

దమాషా ప్రకారం ఇంకా నిధులను విడుదల చేయాల్సి ఉంది. కేంద్రం ఇంకా నిధుల విడుదలపై నోరు మెదపడం లేదు. మరో వైపు ప్రతి నెల జీపీలకు రాష్ట్రం విడుల చేయాల్సిన టీఎఫ్‌సీ నిధులు ఐదు నెలల నుంచి జీపీ ఖాతాలలో జమ చేయడం లేదని ఇలాగైతే పంచాయతీలను ఏవిధంగా నిర్వహించగలమని,సకాలంలో బిల్లులు రాకా ఇప్పటికే తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించని పరిస్థితిల్లో ఊళ్లలో తలదించుకోవాల్సిన దుస్థితి ఉందని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు. ఇప్పటికే అనేక మంది సర్పంచ్‌లు అప్పుల ఊబిల్లో చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కండ్ల ముందే కదులాడుతూవిషాదాన్ని నింపాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెండింగ్‌లోని నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పంచాయతీలపై మోయలేని నిర్వహణ భారం..

గ్రామ పంచాయతీలపై మంచినీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ వీధి దీపాలు వంటి సాధారణ విధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ భారత్-స్వచ్ తెలంగాణ, నర్సరీలు, చెట్ల పంపకం, డంపింగ్ యార్డులు, శ్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పల్లె క్రీడా ప్రాంగణాలు కీలకంగా నిర్వహించాలని బాధ్యతలను అప్పగించింది. ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ, లక్ష్యాలను విధించింది. ఈ బాధ్యతల్లో ఎక్కడ విఫలమైనా సర్పంచ్‌లపై కొరఢా ఝులించి ఏకంగా సస్పెన్సన్ వేటు వేస్తుంది. పంచాయతీ కార్యదర్శిలకు షోకాజ్ నోటీసు జారీ చేస్తుంది. ఆదాయం లేని పంచాయతీలలో ఇన్ని పనులను ఏకకాలంలో చేయడం సర్పంచ్‌లకు సవాల్‌గా నిలిచిందనే చెప్పాలి. ఇక చిన్న పంచాయతీలు, కొత్తగా ఏర్పడిన పంచాయతీల పరిస్థితి దయనీయమనే చెప్పాలి.

కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ రుణం వాయిదా చెల్లింపులు, జీతభత్యాలు వంటి ఖర్చులు తడిసి మోపడై భారంగా నిలిచాయనే చెప్పాలి.ఈ పరిస్థితిల్లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిధులను బాధ్యతగా విడుదల చేస్తే తప్పా తాము గట్టెక్కలేమని సర్పంచ్‌లు తెలిపారు.

ఫ్రీజింగ్‌ను ఎత్తివేసి నేరుగా ఖాతాల్లోకి జమచేయాలి : ప్రవీణ్, సర్పంచ్, బుధరావుపేట



పారిశుద్యం..మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు వంటి అనేక పనులపై జీపీలపై నిర్వహణ భారం పెరిగింది. ప్రభుత్వం కేటాయిం చిన నిధులు సకాలంలో విడుదల చేయడం లేదు.ఖాతాల్లో జమ చేసినట్టే చేసి ఫ్రీజింగ్ విధిస్తుంది. పనులు చేసి, ఖర్చులు పెట్టిన సర్పంచ్‌లు బిల్లుల కోసం యేండ్ల తరబడి ఎదురు చూడాల్సి వస్తుంది.డిజిటల్ కీ ఇచ్చి కూడా నిలుపుదల చేస్తుంది. పారిశుధ్యం, పచ్చదనంతో పల్లెలను తీర్చిదిద్దుతున్నాం. పాఠశాల పారిశుధ్యం జీపీ సిబ్బంది చేయాలని ఆదేశించారు.

అటు ఊర్లో, బడులలో పనిచేస్తుండడం వల్ల కార్మికులపై పనిభారం పెరిగింది. వారికి వేతనాలు పెంచాల్సి ఉంది. ఒకనాటికి నేటికి పల్లెలు బాగుపడ్డాయి.ఇటీవల నిధులు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల సిబ్బందికి వేతనాలు ఇవ్వలేకపోతున్నాం. చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు అప్పుల పాలవుతున్నారు. కనీసం గౌరవ వేతనం కూడా రెగ్యూలర్‌గా ఇవ్వడం లేదు.పనులు చేయకపోతే షోకాజ్ నోటీసులు జారీచేస్తూ సర్పంచ్‌లను బెదిరిస్తున్నారు. సర్పంచ్‌లు ఆర్థిక, మానసిక ఒత్తిడికి లోనౌతున్నారు. వెంటనే ప్రభుత్వం నిధులను నేరుగా జీపీ ఖాతాల్లోకి జమ చేసి ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలి.

అప్పలతో ఆత్మహత్యలు చేసుకొంటున్నా కనికరం లేదా : కొడారి రవి, రామవరం



నెలల తరబడి నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వాలు సర్పంచ్‌ల జీవితాలతో చెలగాట మాడుతున్నాయి. గ్రామాలను అభివృద్ధి పర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత ఉంది. కేటాయించిన నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల సర్పంచ్‌లు అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేంద్రం 15వ ఆర్థిక నిధులు విడుదల చేయకుండా 11 నెలలు అవుతుంది. ప్రతి నెల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. నిధుల ఊసే ఎత్తడం లేదు. ఇక రాష్ట్రం ఇస్తుందనే నమ్మకమే పోయింది. పారిశుధ్యం పనుల భారం పెరగింది. చిన్న జీపీలు నిధుల లేమితో ఉన్నాయి. ట్రాక్టర్ నిర్వహణ, కరెంట్ బిల్లులు, వేతనాలు చెల్లింపులేక పనులన్ని స్థంభిస్తున్నాయి.ఇప్పటికైన ప్రభుత్వం భేషరత్తుగా నేరుగా నిధులను విడుదల చేయాలి.

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీని గద్దెదించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్‌మాదిగ అన్నారు. గత తొమ్మిది రోజులుగా చేస్తున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర శనివారం హసన్‌పర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పాదయాత్రకు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, వల్లాల యాదగిరి, తాళ్ల సంపత్ సంఘీభావం తెలిపారు. అనంతరం జన్ను దినేష్‌మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు మాట ఇచ్చి తీర అధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టకుండా బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ పార్టీ మాదిగలను మోసం చేస్తోందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకుమార్చి 15న జరిగే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్బంధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మాదిగల సంగ్రామ పాద యాత్రలలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 22న ధర్మసాగర్ మండలంలో ప్రారంభమైన పాదయాత్ర తొమ్మిదివ రోజు హసన్‌పర్తికి చేరుకుందన్నారు. ఇప్పటికీ వర్గీకరణ చెయ్యకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 15న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను లక్షలాదిమంది మాదిగలతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజధాని హైదరాబాద్ దిగ్బంధం విజయవంతం చెయ్యటం కోసం ప్రతి మాదిగ హైదరాబాద్ కు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోనాయకులు రాజారపు భిక్షపతిమాదిగ, మంద రాజు మాదిగ, జిల్లా ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ బొడ్డు శాంతిసాగర్, ధర్మసాగర్ మండల కన్వీనర్ గోవింద్ రవి కుమార్, దామెర మండల కన్వీనర్ కొట్టే కళ్యాణ్ మాదిగ, చిలుక రాజు మాదిగ, మండల నాయకులు, బొక్క సాంబరాజు, సీనియర్ నాయకులు బోడ సాంబయ్య మాదిగ, నమ్మిల్ల సూరన్నమాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, రేణిగుంట్ల దుర్గాప్రసాద్‌మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ, నదునూరి ప్రసాద్ మాదిగ, రాము, తదితరులు పాల్గొన్నారు.

యువత ఫిట్‌నెస్‌కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ప్రధానోపాధ్యా యులు నాగకుమారి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్‌ను సర్పంచ్ కాయిత మాధవరెడ్డి,ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యం ఉన్నవారే అధిగా సంపన్నులని,యువత ఫిట్ నెస్ కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. యవత పెడదోవ పెట్టకుండా క్రీడలపైఆసక్తిని పెంపొందించుకోవాలని రోజువ్యాయామం చేస్తూ ఫిట్‌గా ఉండాలన్నారు. మంచి ఆలోచనతో పాఠశాలలో ఈ జి మ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. అంతేకాకుండా మన ఊరు-మనబడి ప్రణాళికలో భాగంగా రూ.13 లక్షల వ్యయంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా డైనింగ్ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎంసీ చైర్మన్ సూత్రపు తిరుమల, ఏఈ రూపా, అయిత రాజాశేఖర్, శ్రీకాంత్, నిరంజన్, కుమార్, అంకుశావళి, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మండల కేంద్రంలోని జెడ్పీహెచెస్ వేలేరులో హెచ్ఎం నాగకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంను ఘణంగా నిర్వహించారు. విద్యార్థులు హెచ్ ఎం గా టి.నితీష్ కుమార్, డిఈఓ గా బి.అక్షయ్ కుమార్, ఎంఈఓగా కే.శతేజ తో పాటు 36 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ 12వ వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ శివారు ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో 12వ వార్షికోత్సవ వేడుకలు (పరివర్తన్ - 23) ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మోటివేషన్ స్పీకర్ సంద్ర సుధీర్ కుమార్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులనీ, మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందన్న విషయాన్ని ప్రాక్టికల్‌గా నిరూపించే ప్రయత్నం చేశారు. ముఖ్య అతిథి కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ రామస్వామి నాన్న మాట్లాడుతూ ఈ రోజులలో విద్య అనేది నూతన ఒరవడిని సష్టించేదిగా ఉండాలనీ, పాఠశాల దీనికి భూమికనందిస్తుందని చెప్పారు. విశిష్ట అతిథి స్థానిక మండల విద్యాధికారి రామకిషన్ రాజు మాట్లాడుతూ విద్యార్థుల సహజమైన ప్రతిభాపాటవాలను వెలికి తీయడంలో ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ ముందంజలో ఉందని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపా ల్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల కరికులం, విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికి తీసే వైజ్ఞానిక ప్రదర్శన గురించి,విద్యార్థు ల విద్యాభివద్ధికి జరిగే ప్రణాళికా విద్యాబోధన గురించి వివరించి చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కతిక కార్యక్రమాలు, నత్యా,నాటిక, ఉపన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి.

పర్సెంటేజీలు పుచ్చుకున్నారు...

బిల్లులు ఇవ్వడం మరిచారు



నవతెలంగాణ-ఆత్మకూర్

అగ్రంపహాడ్ సమ్మక్క- సారలమ్మ జాతరకు భక్తులు వచ్చే దారులకు 5 లక్షల రూపాయలతో మట్టి రోడ్లు వేశానని మాజీ సర్పంచ్ కూస కుమారస్వామి తెలిపారు.బిల్లు చేయమంటే పంచాయతీరాజ్ అధికారులు పర్సెంటేజీలు ఇస్తేనే బిల్లులు చేస్తామని హుకుం జారీచేశారు. శనివారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామా మాజీ సర్పంచ్ కూస కుమారస్వామి తాను పోసిన మట్టి రోడ్లను జర్నలిస్టులకు చూపిస్తూ తన గోడును వెళ్లబోసుకున్నారు. గత జాతర ముందు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిధులు 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తే అధికారుల ఆదేశాల మేరకు 3 రూపాయల మిత్తి చొప్పున 5 లక్షలు తెచ్చి ముస్తాలపెల్లి గ్రామం నుండి సమ్మక్క గద్దెల వరకు మొరం రోడ్డును వేశానని బిల్లుల కోసం పంచాయతీ రాజ్ 'ఏ.ఈ, డి.ఈ' లు ముందు పర్సెంటేజీలు ఇస్తేనే ఎంబి రికార్డు చేస్తామని అనడంతో ఎంత ప్రాధేయపడ్డ అధికారులు బిల్లు రికార్డు చేయలేదని కూస కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేసారు. మూడు రూపాయల మిత్తి చొప్పున అప్పు చేసి పంచాయితీ రాజ్ ఎ.ఈ,డి.ఈ లకు 70 వేల నగదు అందించారు. వారి అనుచరులకు మరొక 20 వేల రూపాయలు అందించిన కూడా అడిగిన కాడికి ఇవ్వడం లేదని ఆరు నెలలు చెప్పులు అరిగేలా తమ చుట్టూ తిప్పుకొని తప్పుడు ఎంబి రికార్డు చేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఎంబి తీసుకొని బిల్లు కోసం పోతే తప్పుడు రికార్డు చేసారు నీకు బిల్లు రాదని ఉన్నత అధికారులు అంటున్నారని మాజీ సర్పంచ్ చెప్పారు. చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేక బిల్లు రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోయి అవస్థలు పడుతున్నానని జిల్లా అధికారులు స్పందించి నాకు వెంటనే బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. నాకు సకాలంలో బిల్లులు రాకుంటే కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తానని మాజీ సర్పంచ్ కూస కుమారస్వామి హెచ్చరించారు. అధికార పార్టీ మాజీ సర్పంచ్ నాకే పనిచేయని అధికారులు ఎవరికీ చేస్తారని అయన ప్రశ్నించారు.అధికారుల్లో అవినీతి తాండవిస్తుందాని దీని పై ప్రభుత్వం వెంటనే చెర్యలు తీసుకోవాలని కోరారు.అవినీతి అధికారులు అయిన పంచాయితీ రాజ్ ఏఈ,డిఈ లను సస్పెండ్ చేయాలనీ ఉన్నత అధికారులను వేడుకున్నారు.

నాడు పూడ్చివేశాడు.. నేడు వార్తకు స్పందించాడు

ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువను మట్టి కోసం..

'నవతెలంగాణ'కు స్పందించిన జిల్లా అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్



కాంట్రాక్టు పనులకోసం అక్రమంగా మట్టి తరలించేందుకు ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువను కాంట్రాక్టర్ పూడ్చివేసి పనులను పూర్తి చేసుకున్నాడు..తిరిగి మట్టి తీయడం మరిచాడు. 'నవతెలంగాణ దినపత్రికలో 'నాసిరకం పనులు ... పట్టించుకోని అధికారులు' అనే వార్త కథనానికి స్పందించిన అధికారులు కాంట్రా క్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ శివారులో గల చెరువు సమీపంలోని ఎస్ఆర్ఎస్పీ కెనాలును కాంట్రాక్టర్ ఓదెల రమేష్ గత సంవత్సర క్రితం తాను పట్టిన కాంట్రాక్టు పనుల కోసం ఎస్ ఆర్ఎస్పీ కెనాలును పూడ్చివేసి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వా భూమి లోని మ ట్టిని, మొరాన్ని అక్రమంగా తరలించారు. ఎస్ఆర్ఎస్పీ కాలువను పూడ్చి వేయ డంతో అప్రాంతంలోని రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామ స్తులు సమాచారం ఇవ్వడంతో వరుస కథనాలు రావడంతో జిల్లా ఉన్నత అధికా రులు స్పందించి ఎస్ఆర్ఎస్పీ కాలువను మరమ్మత్తులు చేపించి పూర్వ వైభవం తెప్పిం చారు. మండల ప్రజలు నవ తెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛభారత్



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్లో ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యం లో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్ర మం నిర్వహించారు స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తాచెదారం శుభ్రపరిచారు. కార్యక్రమం లో పోలీసులు తిరుపతి కిషన్ నాయక్, సీఆర్పీఎఫ్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

అనుదినం జనస్వరం

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి , వరంగల్

7

ఆదివారం 05 మార్చి 2023





కంప నిధుల స్వాహాకు యత్నాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ పలిమెల అటవీ శాఖరేంజిలా పరిధిలో పరిధిలో ప్రభుత్వం ద్వారా మంజూరైన కంపనిధుల నుండి చెక్ డ్యాములు వాచింగ్ టవర్స్‌ను అటవీ శాఖ అధికారులు టెండర్ల ద్వార నిర్వహించకుండా బినామీపేర్లతో పనులు చేపడుతూ నిధుల స్వాహాకు యత్నిస్తున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్‌రెడ్డి ఒకప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకతి వనాల పేరుతో నిధులు గోలుమాల్ చేస్తూ ఉంటే అందులో భాగంగా నే ఈ కంప నిధుల నుండి వచ్చిన నిధుల ను ఫారెస్ట్ అధికారులు టెండర్ల ప్రక్రియ లేకుండా బినామీ పేర్లతో నిధుల స్వాహా రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ దీనిపై స్పందించి వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పనుల్లో స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ దివాకర



నవతెలంగాణ-మల్హర్‌రావు

రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర మిషన్ భగీరథ,ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయితీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం 'నవ తెలంగాణ' దినపత్రికలో 'చిగురుపల్లిలో తాగునీటికి కటకట' అనే కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పని చేయాలన్నారు. తాగునీటి సమస్యలు వస్తే వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం తాడిచెర్ల మాలవాడలో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్,తాగునీటి సమస్యను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈ రమేష్, ఏఈ హరిత,మిషన్ భగీరథ డిఈ కిరణ్,ఏఈ కల్యాణి, సర్పంచ్‌లు సుంకరి సత్తయ్య, రాజునాయక్, ఎంపీఓ విక్రమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు హక్కులను వినియోగించుకోవాలి

మహిళా శక్తి కేంద్రం కో-ఆర్డినేటర్ అనూష



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలు చట్టాలు తెలుసుకొని హక్కులను వినియోగించు కోవాలని మహిళా శక్తి కో-ఆర్డినేటర్ అనూష సూచించారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, జిల్లా సంక్షేమశాఖ అధికారి సామ్యూల్ ఆదేశాల మేరకు ముందస్తుగా శనివారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీలో అవగాహనర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై లింగ వివక్షత చూపరాదని, ఆపద సమయంలో మహిళలు 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించుకోవాలన్నారు.

మహిళలు పురుషులతో సమానంగా సాంకేతను తెలుసుకొని అన్ని రంగాల్లో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళాశక్తి కో-ఆర్డినేటర్ మమత, సిహెచ్‌ఓ రాజయ్య, అంగన్వాడి సూపర్‌వైజర్ గోలి రజిత, అంగన్‌వాడీ టీచర్లు జి.పద్మ, వి.రాజమణి, కే.పద్మ, ఎన్.సమత, వి.సుజాత, కే.కవిత, అంగన్‌వాడీ ఆయా జి.హైమావతి, ఏఎన్ఎం సిహెచ్.స్వప్న, ఆశా వర్కర్లు జి.రాజేశ్వరి, డి.హైమావతి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో శ్రీరామహోమాలు



నవతెలంగాణ-గణపురం

విశ్వశాంతి, లోక కళ్యాణార్థం 1008 హనుమాన్ దేవాలయాల్లో శ్రీరామ హోమాలు, అష్టోత్తరశతనామాలతో శ్రీరామ యజ్ఞాలు నిర్వహిస్తున్న ట్లు తెలంగాణ రాష్ట్ర హనుమాన్ ప్రచారకులు గాదేపాక శ్రీరాములుస్వామి తెలిపారు. మండలంలోని లక్ష్మారెడ్డిపల్లిలోని అభయాంజనేయ, రామలింగేశ్వరస్వామి ఆలయంలో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకరక్షకుడైన హనుమంతుని దగ్గర యజ్ఞాలు చేయడం వలన ప్రజలు పాడిపంటలు,అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవనం సాగిస్తారని భావిస్తూ 1008 హనుమాన్ ఆలయాలలో యజ్ఞాలు నిర్వహించడానికి పూనుకున్నాని, ఇప్పటి వరకు 255 ఆలయాలలో హోమాలు దిగ్విజయంగా పూర్తి అయ్యాయని, మిగిలినవి 2024 సీతారాముల కల్యాణంవరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

శ్రీ నారాయణ పాఠశాలలో గ్రీన్ కలర్ డే వేడుకలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో మంగళ వారం గ్రీన్ కలర్ డే వేడుకలను మంగళవారం ఘనంగా జరుపు కున్నారు. భూమిరక్షణ థీమ్ సందర్భంగా గ్రీన్‌కలర్‌డే నిర్వహించారు. నర్సరీ నుండి 2వ వరకు క్లాస్‌గ్రీన్ కాస్ట్యూమ్స్‌లో పాల్గొన్నారు. గ్రీన్ డ్రాయింగ్ పోటీలు వేషధారణ పోటీలను ఉపాధ్యాయులు స్వప్నలత, స్రవంతి, మనీ షా నిర్వహించారు. ప్రిన్సిపాల్ స్రవంతి కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవి. సిబ్బందిని అభినందించారు.

ఎన్‌హెచ్ ఫుట్‌పాత్‌లను అద్దెకిస్తున్న ఇంటి యజమానులు

పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు

నవతెలంగాణ-కాటారం

కాటారం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందటంతో ఇంటి యజమానులు షట్టర్‌లను కిరాయిస్తూ డ్రైనేజీ పైనున్న ఫుట్‌పాత్‌లపై ఫ్రూట్ షాప్స్ ఇస్తున్నారు. కొంతమంది చిరువ్యాపారులు వేలలో రూపాయలు అద్దెలు చెల్లిస్తూ ఏకంగా డ్రైనేజ్ మీదనే వ్యాపారం కొనసాగిస్తున్నారు. డ్రైనేజీ పైనున్న స్థలానికి నెలకు 3 నుంచి రూ.5వేల అద్దె చెల్లిస్తూ మిర్చి బండ్లు, అరటిపండ్ల దుకాణాలు, టీ స్టాల్, దుకాణాలను చూసి డ్రైనేజ్ ఎక్కడ ఉందో కనుక్కోవడం చాలా కష్టమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది బడా బాబులు డ్రైనేజీ మీద అక్రమ కట్టడాలు కట్టి వేల రూపాయలకి ఇస్తున్నారు. ఎన్‌హెచ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపా రం ఇష్టం వచ్చినట్టు డ్రైనేజ్, ఫుట్ పాత్ ల పై అక్రమ కట్టడాలు కట్టడం వలన నడక ద్వారా వెళ్లే ప్రజలు జాతీయ రహదారిపై వెళ్లాల్సి వస్తుంది. రహదారిపై వెళ్లడం ద్వారా తలుచు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రజల ప్రయాణం ప్రమాదకరంగా మారింది

కాటారంలో బస్ స్టేషన్ లేక ప్రజలు రోడ్లపైనే బస్సు కోసం ఎదురు చూడాల్సి పరిస్థితి ఉన్నది వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు డ్రైనేజ్ ఫుట్ పాత్ ల పై అక్రమ కట్టడాలు కట్టడం ద్వారా ప్రయాణం చేయవలసిన ప్రజలు నడిరోడ్డుపై నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ వాహనం ఎప్పుడు ఢీ కొడుతుందో భయంతో ప్రయాణికులు ప్రయాణం చేయవలసి వస్తుంది.

ఉచిత మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఉచిత మెటీరియల్‌ను టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ స్థానిక సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి. యూత్ అధ్యక్షులు కేశవ్, ఎస్సీసెల్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,బీసీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు కిష్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేష్ ,సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, లచ్చిరెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పంపిణీ చేశారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రాంచందర్‌రావు



నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని భూపాలపల్లి సివిల్ కోర్టు జడ్జి రాచందర్ రావు అన్నారు. మంగళవారం మండ లంలోని చెల్పూర్ జడ్పీ ఎస్-ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సులో అండర్ దిశ ప్రాజెక్ట్ స్కీమ్‌లో భాగంగా హాజరై మాట్లాడారు. స్త్రీలు పిల్లలు అంగ వైకల్యం గల పిల్లలు సీనియర్ సిటిజన్స్ ఎస్సీ ఎస్టీ బీసీ కింద ఎంపిక చేయబడిన వాటి గురించి క్లుప్తంగా వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టాలు తెలిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ విజయపాల్‌రెడ్డి, హెచ్‌ఎం జమ్మూ నాయక్. ఎస్ఐ అభినవ్. సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు వేగంగా పూర్తి చేయాలి : జెడ్పీ సీఈవో





నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఅమలుచేస్తున్న మన ఊరు-మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న అభివృద్ధి పనులువేగంగా పూర్తి చేయాలని జయశం కర్ భూపాలపల్లి జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి రఘువరన్ అన్నారు. శనివారం మండలంలోని బెగుళూరు ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేసినారు. పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఇంకను ఫ్లోరింగ్, వాటర్‌సంపు పూర్తికానందున మేజర్, మైనర్ పనులను 15రోజుల్లోగా పూర్తి చేయాలని సర్పంచ్, ఏఈ పంచాయతీరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించినారు. వారు పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేస్తూ పాలిథిన్ బ్యాగులో విత్తిన విత్తనాలలో కొన్ని మొలకెత్తనందున తిరిగి స్థానికంగా లభ్యమయ్యే విత్తనాలను కొనుగోలుచేసి తిరిగి పాలిథిన్ బ్యాగులో విత్తనాలు విత్తాలని, ఈ విధంగా నర్సరీ టార్గెట్ మేరకు పూర్తస్థాయిలో మొక్కలు పెంచాలని, ప్రస్తుతం ఎండాకాలం ప్రారంభమై ఎండలు తీవ్ర మవుతున్నందున ఎండవేడిమికి మొక్కలు చనిపోయే అవకాశం ఉన్నందున షేడ్‌నెట్ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వనసేవ ద్వారా రెండు మార్లు మొక్కలకు నీరు పట్టించాలని, అంతేకాకుండా గత సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని వాచర్ సహాయంతో ట్రీగా మొక్కచుట్టూ సాసర్ ఏర్పాటుచేసిచేసి గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా మొక్కలు చనిపోకుండా నీరు పట్టించాలని ఆదేశించారు.

అనంతరం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శి కి గ్రామంలో 100శాతం పన్నులు వసూలు చేయాలని సూచించారు. గ్రామంలో రోడ్లను, సైడ్ డ్రైన్ లను పరిశీలించి గ్రామంలో ఎప్పటికప్పుడు సానిటేషన్ సానిటరీవర్కర్ల ద్వారా చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీరాజ్, స్థానిక సర్పంచ్ ఆకుల సమ్మక్క ఎస్ఎంసి చైర్మన్, బెగుళూరు పంచాయతీ కార్యదర్శి దామోదర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడుగా హరీష్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా మాడ హరీష్ రెడ్డి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాదులో తెలంగాణ జాగృతి రాష్ట్రఅధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ 2009 మలీ దశ తెలంగాణ ఉద్యమం కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదానికి ఆకర్షితులై ఉద్యమంలో పాల్గొనడం జరిగిందన్నారు. 2009 నుండి 2012లో టిఆర్ ఎస్విలో క్రియాశీలక పాత్ర పోషించడంతో పాటు విద్యార్థులు, యువకులను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించడం జరిగిందన్నారు. 2012లో దాస్యం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో చేరడం జరిగిందన్నారు. 2012 నుండి 2013 వరకు తెలంగాణ జాగతి కార్యకర్తగా పని చేస్తూనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో వందలాది మంది విద్యార్థులను యువకులను జాగృతి లో చేర్పించడం జరిగిందన్నారు. 2013 నుంచి 2014 వరకు భూపాలపల్లి తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం పట్టణ , మండల అధ్యక్షులుగా పని చేయడం జరిగిందని వివరించారు. 2014 నుండి 2015 వరకు భూపాలపల్లి టిజెఎస్ఎఫ్ నియోజకవర్గం కన్వీనర్‌గా పని పనిచేస్తూ 2015 నుంచి 2017 వరకు ఉమ్మడి వరంగల్ టీజేఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షులు గా పనిచేయడం జరిగిందన్నారు. 2017 నుండి 2023 జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొనసాగుతూ గడిచిన 10 సంవత్సరాల నుండి సేవలు అందించిందుకుగాను గుర్తించి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో మరోసారి అధ్యక్షుడిగా నియమించిన కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి కృషిచేసిన భారతి జాగృతి రాష్ట్ర ప్రధాన రంగునవినచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్‌భాస్కర్, మేడే రాజీవ్ సాగర్, కొరబోయిన విజయ్‌కుమార్, మంచాల వరలక్ష్మి పసుల చరణ్, అనంతుల ప్రశాంత్ , మునికుంట్ల ఐలేష్ కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కవితను కలిసిన వారిలో టీజేఎస్ఎఫ్ జిల్లా నాయకులు అభిలాష్‌రెడ్డి, అరుణ్, సీరజ్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎనిమిదవ రోజుకు చేరిన విద్యుత్ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-గణపురం

విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం ముందు చేస్తున్న నిరసన ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ మాట్లాడుతూ పిఆర్సి ప్రకటించే వరకు ఈ పోరాటాలు ఇలాగే కొనసాగుతాయన్నారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రణాళికలో భాగంగా కేటీపిపి పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ భోజనం విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు భారీ ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఏడాది గడుస్తున్న ఇంకా పిఆర్సి ప్రకటించకపోవడంతో ఉద్యోగులలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంద న్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేదంటే నిర సన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కిందిస్థాయి ఉద్యోగుల నుంచి పై స్థాయి వరకు అనేకులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధర పెంపుపై నిరసన ర్యాలీ, ధర్నా





నవతెలంగాణ-వరంగల్

బహుజన సమాజ్‌పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధర పెరుగుదలను నిరసిస్తూ వరంగల్ పార్టీ ఆఫీస్ గోపాల స్వామి గుడి దగ్గర నుండి ఎంజీఎం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజురోజుకీ వంట గ్యాసు ధరలను అధికంగా పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.గ్యాస్‌పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాడుతామని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదారాపు రవికుమార్, వరంగల్ జోనల్ మహిళా కన్వీనర్ కొల్లూరి రజిత , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్ , వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ పుష్పత్రి , మండల కన్వీనర్లు సుమలత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ....

హసన్‌పర్తి : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు సామాన్యులకు మోయలేని భారంగా తయారైందని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ విమర్శించారు. శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంద సుచందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర రూ.410 ఉంటే ఇప్పుడు దాన్ని రూ.1174 పెంచిందని ఇప్పటికీ రూ.764 ప్రజలపై అదనపు భారం వేయడం జరిగిందన్నారు. నిత్యావసరవస్తుల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా గ్యాస్ ధరలను పెంచడం ఏంటని ప్రశ్నించారు. మంచి రోజులు వస్తున్నాయని చెబుతున్న బీజేపీ పాలకులు, ధరలు పెంచి ప్రజలపై భారాలు వేయడమే మంచి రోజులా అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ధరలు పెంచకుండా ఎన్నికల్లో గెలిచిన తర్వాత ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. బీజేపిని గద్దె దించితేనే ప్రజలపై దరల బారం తగ్గుతుందని ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మౌనిక, సుస్మిత, పోతరాజు కర్ణ, రమేష్, రమణారెడ్డి, గోల్కొండ శివ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పనూనె కర్మాగారం ఏర్పాటు చేస్తాం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో ఇప్పనూనె కర్మగారం ఏర్పాటు చేయుటకు ఏటూరునాగారం జీసీసీ డివిజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్టి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన గిరిజన సహకార సంఘం సమావేశంలోఆయన మాట్లాడుతూ ఐటిడిఏ ఆధ్వర్యంలో 60 శాతం సబ్సిడీతో పరిశ్రమలు ఏర్పాటు చేయుటకుగిరిజన యువత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కిసనాయక్ మాట్లాడుతూ కాళేశ్వరం, మహాదేవపూర్, కాటారం, మహముత్తారంలో జీసీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులుఏర్పాటు చేయాలనికోరారు. మరో డైరెక్టర్ కిష్టయ్య మాట్లాడుతూ తిప్పపువ్వు ధర రూ.30 నుండి రూ.40లకు పెంచాలన్నారు. జీసీసీ ఆధ్వర్యంలో ఉన్న ఎకరం 18 గుంటల భూమిని తహశీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపి అక్కడ పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలనికోరినట్టు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ హరిలాల్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మాడే కుమార్, ఐదు మండలాల గిరిజన సంఘ నాయకులు జిసిసి గోదా ఇన్చార్జి సీతునాయక్ జిసిసి బ్రాంచ్ పరిధిలోని సేల్స్‌మేన్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ క్రీడా మైదానంలో మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలను ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం డిజిఎం (పర్సనల్) ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జిఎం చేతుల మీదుగా బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీఓ శ్యామ్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ ఉత్తమ్, సేవా సెక్రెటరీ లక్ష్మి, సేవ సభ్యులు పుష్పలత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం సేవలకు చెన్నూరు వాసి,మానవతావాది ఎమ్‌ఏ గఫార్ సందర్శించి, ఆర్థిక చేయూత అందజేస్తామని మాట ఇవ్వడం అభినందనీయమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.వేసవిలో ప్రజల దాహం తీర్చడం పుణ్య కార్యంగా,ధర్మంగా స్వీకరించి,వేసవి చలివేంద్రాల నిర్వహణకు సహకారం అందిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షాహీన్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నాయకులు మెరుగు లక్ష్మణ్,కారెంగుల బాపురావు,చిలుక రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి



నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధితుడు ఊరు గొండ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే శనివారం ఉదయం మేత నిమిత్తం గేదెల మందలో సమీప అడవికి వెళుతుండగా గ్రామంలోని మహాత్మానగర్‌లో రోడ్డుపక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అక్కడ నీరు నిల్వ ఉండడంతో తాగేందుకు గేదె వెళ్లగా ట్రాన్సార్మర్ కు ఎర్త్ సరిగా లేకపోవడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మతి చెందినట్లు బాధితుడు ఆరోపించారు. గేదె మృతితో బాధితులు ఊరుకొండ యాదగిరి బోరున విలపించాడు. గేదే విలువ సుమారు 50 వేలు ఉంటుందని బాధితుడికి నష్టపరిహారం అందేలా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

13 నుండి ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యక్తిత్వ వికాస తరగతులు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

వంశీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ సైకాలజిస్ట్, సీనియర్ మోటివేషనల్ స్పీకర్, కౌన్సిలర్ గంప నాగేశ్వరరావు సారధ్యంలో మార్చి 13,14 తేదీల్లో యువతకు, నిరుద్యోగులకు, ప్రతి వ్యక్తికి అవసరమైన వ్యక్తిత్వ వికాసతరగతులు నిర్వహిస్తున్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో రెండు రోజులు పాటు జరిగే కార్యక్రమానికి ప్రముఖ మోటివేషన్ స్పీకర్లు యండమూరి వీరేంద్రనాథ్, జేడీ లక్ష్మీనారాయణ, సత్యవాణి, నైనా జైస్వాల్, లక్ష్మీపురం వేణుగోపాల్, బాల లత, జగన్ గురూజీ, వేణు కళ్యాణ్ తదితర 20 మంది ప్రముఖులు హాజరు కానున్నారు. రెండు రోజులు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుంది. క్లాసులకు హాజరయ్యే వారికి రెండురోజులపాటు మధ్యాహ్న భోజనం నిర్వాహకులు ఉచితంగా అందిస్తున్నారు. ఆసక్తి కలిగిన వారు http://gampa.in/event వెబ్ సైట్ లో నమోదు చేసుకోవలెను. విద్యార్థులు, యువత కు మంచి మార్గ నిర్దేశనం చేయాలనే సదుద్దేశంతో వంశి రెడ్డి ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నారు.

పల్లెల్లో పెరుగుతున్న కోతుల,కుక్కల బెడద.?

పట్టించుకోని పాలకులు, అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, మల్లారం,పెద్దతూండ్ల,చిన్నతూండ్ల, కొయ్యూర్, వల్లెంకుంట, కొండంపేట గ్రామాల్లో కుక్కల,కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. కుక్కల,కోతుల బెడద నుంచి కాపాడాలని అధికారులను,పాలకులను వెడుకొన్న పట్టించుకోవడం లేదని మండలప్రజలు వాపోతున్నారు. నిత్యం కోతులు పదులసంఖ్యలో గుంపులు గుంపులుగా బయలుదేరి కిరాణా దుకా ణాలు, ఇళ్లలోకి చొరబడి నిత్యావసర సరుకులని ధ్వంసం చేయడమే కాక మీదకు వస్తు గాయపరుస్తున్నగా ప్రజలు వాపోతున్నారు.వంట పొలాలను ధ్వంసం చేయడమే కాక విధులగుండా, రోడ్లపై వెళుతున్న విద్యార్థుల, వృద్ధులు, ప్రజలపై దాడులు చేస్తూ గాయపర్చడంతో పలువురుఆసుపత్రుల పాలైన సంఘటనలు కోకొల్లలు. ఇటీవల తాడిచెర్ల ఎస్సీ కాలనీలో రాజయ్య, మొగిలి, కౌసమ్మ దుర్గమ్మ, రాజ మ్మ, పోషక్కలను తీవ్రంగా గాయపర్చినట్లుగా చెప్పారు. పల్లెల్లో కుక్కల, కో తుల బెడద నుంచి ప్రజలను రక్షించాలని పలుమార్లు విన్నవించినా అధికారు లు, పాలకులు పట్టించుకోవడం లేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్న తాధికారులు పట్టించుకొని కుక్కల,కోతుల బెడద నుంచి కాపాడాలనికోరుతున్నారు.

